# ప్రాథమిక విద్యలో డిప్లమా (D.El.Ed)

## కోర్సు - 501

## భారతదేశంలో ప్రాథమిక విద్య :
## సామాజిక - సాంస్కృతిక దృక్పథం

## ఖండం - 2
## భారతదేశంలో ప్రాథమిక విద్య : సమకాలిక స్థితి - 1


**జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ**

A-24/25, ఇన్స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్ - 62, నోయిడా,
గౌతమ బుద్ధ నగర్, ఉత్తరప్రదేశ్ - 201 309.
వెబ్‌సైట్ : www.nios.ac.in

క్రెడిట్ పాయింట్లు (4 = 3 + 1)

| ఖండం | భాగం | భాగం పేరు | పాఠ్యాంశ అధ్యయన తరగతులు | | ఆచరణాత్మక అభ్యసనం |
|---|---|---|---|---|---|
| | | | పాఠ్యాంశం | కృత్యము | |
| ఖండం- 1: భారతదేశంలో ప్రాథమిక విద్య : ఒక పునరావలోకనం | భాగం-1 | భారతీయ విద్యా వ్యవస్థ - I | 4 | 2 | ప్రాచీన గురువు, నేటి ఉపాధ్యాయుల తులనాత్మకత |
| | భాగం-2 | భారతీయ విద్యా వ్యవస్థ - II | 5 | 3 | NCF 2005 దృష్ట్యా ఏదైనా పాఠ్యపుస్తక మూల్యాంకనం |
| | భాగం-3 | ప్రాథమిక హక్కుగా విద్య | 4 | 2 | 2009 RTE Act ఉపాధ్యాయుల పాత్ర, బాధ్యతల విశ్లేషణ |
| | భాగం-4 | సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం కొరకు సంస్థాగత నిర్మాణం | 4 | 2 | జార్ఖండ్‌లో ప్రాథమిక విద్య - సంస్థాగత నిర్మాణం |
| ఖండం : 2 భారతదేశంలో ప్రాథమిక విద్య - సమకాలిక స్థితి - 1 | భాగం-5 | సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం కొరకు సంవిధానం - I | 5 | 3 | |
| | భాగం-6 | సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం కొరకు సంవిధానం - II : సర్వశిక్షా అభియాన్ | 5 | 3 | సంబంధిత పాఠశాలలో మధ్యాహ్న భోజన అనుభవం |
| | భాగం-7 | సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం - ప్రణాళిక, నిర్వహణ | 6 | 3 | |
| ఖండం : 3 భారతదేశంలో ప్రాథమిక విద్య - సమకాలిక స్థితి - 2 | భాగం-8 | ప్రాథమిక విద్యకై ఉపాధ్యాయుల తయారీ | 6 | 3 | ఆలోచనాపరుడైన ఉపాధ్యాయునిగా మీ గుణాత్మకత |
| | భాగం-9 | వెనుకబడిన తరగతుల పిల్లల విద్యకై ఉపాధ్యాయుల తయారీ | 6 | 3 | మీ పరిసరాలలో గల SC / ST / మైనారిటీ పిల్లలకు చేరువ, నిలుపుదల సమస్యల గుర్తింపు మీ పాఠశాలలో బాలల హక్కుల రక్షణకై కార్యాచరణ యోజన |
| | భాగం-10 | ప్రాథమిక విద్య - అంతర్జాతీయ దృశ్యం | 5 | 2 | |
| | | బోధన | 15 | | |
| | | మొత్తం | 64 | 26 | |
| | | పెద్ద మొత్తం | 64 + 26 + 30 = 120 గం॥ | | |

# భాగం-5: సార్వజనీన ప్రాథమిక విద్యావిధానం కొరకు సంవిధానం-1

**నిర్మాణం**

5.0 పరిచయం

5.1 అభ్యాసన లక్ష్యాలు

5.2 సార్వజనీన ప్రాథమిక విద్యావిధానం (UEE)

5.3 సార్వజనీన ప్రాథమిక విద్య కొరకు రూపొందించబడిన ప్రాజెక్టు

- 5.3.1 UP (యు.పి) - బేసిక్ విద్యా ప్రాజెక్టు
- 5.3.2 బీహార్ విద్యా ప్రాజెక్టు
- 5.3.3 లోక్ జంబుష్
- 5.3.4 శిక్షా కర్మీ
- 5.3.5 మహారాష్ట్రవంటి రాష్ట్రాలకు నిర్దేశించబడిన ప్రత్యేక ప్రాజెక్టులు.
    - 5.3.5.1 సాంఘికంగా వెనుక బడిన పిల్లల కొరకై రూపొందించిన పథకాలు
    - 5.3.5.2 బాలికలకై పథకాలు
    - 5.3.5.3 ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకొరకు నిర్దేశించిబడిన పథకాలు
    - 5.3.5.4 సుదూర ప్రాంతాల పిల్లలకొరకు నిర్దేశించబడిన పథకాలు
    - 5.3.5.5 బడిలో చేరని పిల్లలు (Out of the school children) కొరకు నిర్దేశించిన పథకాలు
    - 5.3.5.6 ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (Special Target Group) కొరకు నిర్దేశించబడిన పథకాలు (అంగవైకల్యం, దేవదాసిల పిల్లలు మొ.వారు)

5.4 జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాలు (DPEP)

- 5.4.1 DPEP యొక్క లక్ష్యాలు జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాల లక్ష్యాలు
- 5.4.2 DPEP లోని ముఖ్యాంశాలు
- 5.4.3 DPEP యొక్క ఆచరణ ప్రణాళిక
- 5.4.4 సంవిధానాలు, కార్యక్రమాలు
- 5.4.5 సార్వజనీన ప్రాథమిక విద్యా కార్యక్రమంపై DPEP ప్రభావం

5.5 సారాంశము

5.6 పదకోశం / నిర్వచనాలు

5.7 సంప్రదించవలసిన పుస్తకాలు

5.8 భాగాంత అభ్యసనాలు

## 5.0 పరిచయం

భారతదేశంలో విద్యా విధానం, ప్రణాళికలో ప్రాథమిక విద్య అతిముఖ్యమైన అంశం అని మీ కందరికి తెలుసు. విద్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండిటికి సంబంధించిన అంశం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుండి రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అందిస్తున్నాయి. 1986లో కేంద్రప్రభుత్వం జాతీయ విద్యావిధానం ద్వారా (NPE) అనేక కార్యక్రమాలను అందించి ప్రాథమిక విద్యాస్థాయిని దేశంలో పెంపొందించింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ప్రస్తుతం ప్రాథమిక విద్య పరిస్థితి ఏమిటి? మనం ఎక్కడ ఉన్నాం? రాష్ట్రప్రభుత్వాలు ప్రాథమిక విద్యను రూపొందించడానికి తీసుకొంటున్న చర్యలు, ప్రయత్నాలు ఏవి? ఈ యూనిట్‌లో ఈ ప్రశ్నలన్నింటికి సమాధానాలను మనం కనుక్కొందాం.

## 5.1 అభ్యాసన లక్ష్యాలు

ఈ యూనిట్‌ను అధ్యయనం చేసిన తరువాత మీకు ఈ క్రింది అంశాలను తెలుసుకొంటారు.

- మహారాష్ట్ర రాష్ట్రాన్ని అధ్యయనం చేసిన తరువాత మీ రాష్ట్రంలో ప్రాథమిక విద్య స్థూల ప్రవేశ నిష్పత్తి (Gros Enrollement Ratio GRE) నికర ప్రవేశ నిష్పత్తి (Net Enrollment Ratio NER) ల ప్రస్తుత పరిస్థితిని గురించి ఒక నివేదికను (Report) తయారు చేయండి.
- సార్వజనీన ప్రాథమిక విద్యను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రస్థాయిలో వివిధ పథకాలను పరిశీలించండి.
- మీ రాష్ట్రంలో అమలుచేయబడుతున్న వివిధ పథకాలు సార్వజనీన ప్రాథమిక విద్యను అభివృద్ధి చేసిన తీరును (మహారాష్ట్ర యొక్క కేస్‌స్టడిని దృష్టిలో ఉంచుకొని) సమీక్షించండి.
- సార్వజనీన ప్రాథమిక విద్య కొరకు DPEP జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం అనుసరిస్తున్న సంవిధానాలను ఒక జాబితాగా రూపొందించండి.
- మీ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని DPEP కార్యక్రమాలను, ప్రభావాన్ని సరిపోల్చండి.

## 5.2 సార్వజనీన ప్రాథమిక విద్య (UEE)

మన రాష్ట్రంలో ప్రతి శిశువుకు ప్రాథమిక విద్యను అందించడానికై జరుగుతున్న ప్రయత్నాలను మీరు అభినందించాలి. అయితే దానిని విజయవంతంగా అమలు జరపడానికి ఆటంకాలుగా ఉన్న అనేక అంశాలను తొలగించడానికి మీరు ఎంతో కష్టపడి పనిచేయవలసి వస్తుంది.

ప్రతి రాష్ట్రంలో బడికి వెళ్ళటానికి పిల్లలకూ, పంపడానికి తల్లిదండ్రులూ ఎదుర్కొంటున్న సమస్యలు అనేక రకాలుగా ఉంటాయి. ఈ క్రింది బాక్స్‌లో పై అంశానికి సంబంధించిన ఒక ఉదాహరణను పరిశీలిద్దాం.

ప్రకాష్ గణేష్ పాటిల్ దుమ్‌కాడ జిల్లాలోని మొహాడీ (Mohadi) అనే గ్రామంలో 4వ తరగతి చదువుతున్న ఒక అక్కయ్య ఉన్నారు. ప్రకాష్ తండ్రి గణేష్ ఎద్దుల కాలి గిట్టలకు నాడా లను బిగిస్తున్న ఒక కమ్మరి. చెరుకుగడలను కోతలు కోసి, ఎద్దుబళ్లలో రవాణా చేస్తూ, వారి ఎడ్లలను గణేష్ దగ్గరకు తెస్తూ ఉండేవారు.

దీని ద్వారా మంచి ఆదాయం లభిస్తూ ఉండేది. ఆ విధంగా 'కమ్మరి' ఆరునెలలపాటు ఆ చెరకు పంట కోస్తున్న వారితో పనిచేసాడు. దీపావళి పండగకు ముందు గణేష్ తన కుటుంబంతో సహా చక్కెర ఫ్యాక్టరీకి దగ్గరగా ఉన్న పరిసరాలకు వచ్చారు. అక్కడికి వచ్చాక ప్రకాష్ జిల్లా పరిషత్ స్కూల్‌లో చేరాలని అనుకున్నాడు. ఈ విధమైన ప్రయత్నంలో ఒక స్కూల్ నుండి ఇంకొక స్కూల్‌కు బదిలి అయ్యే క్రమంలో తగిన పక్రియను అనుసరించే సమయంలో అతను రెండు సంవత్సరాలు కోల్పోయాడు. అంటే గ్రామీణ పాఠశాల నుండి జిల్లా పరిషత్ స్కూల్‌లో చేరటానికి రెండు సంవత్సరాలు నష్టపోయాడు.

దీనిని గురించి మీరు ఆలోచిస్తున్నప్పుడు ఈ క్రింది రెండు ప్రశ్నలను పరిశీలించండి.

- ప్రకాష్ స్కూలు మానేసి (చదువుమానేసి) తండ్రి వ్యాపారంలో సహాయం చేయాలని ఆలోచిస్తున్నాడు. అతను స్కూలు మానేయాలని మీరు అనుకుంటున్నారా?
- ప్రకాష్ తన చదువును కొనసాగించడానికిగాను ప్రకాష్ తండ్రికి మీరు ఏవిధంగా మార్గనిర్దేశ్యం చేస్తారు?

ఇటువంటి సమస్యల నివారణకై మహారాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా ఒక ప్రదేశం నుండి మరియొక ప్రదేశానికి వెళ్లి చదువు కొనసాగించడానికి వీలుగా 2001లో 'షక్కర్‌శాలలు' (చక్కెరశాలలు) అన్న ఒక సంవిధానాన్ని ప్రవేశపెట్టింది. ఇవి సంవత్సరం మొత్తం పనిచేయవు. అవి విద్యాసంవత్సరం రెండవ భాగంలో మాత్రమే పని చేస్తాయి. సాధారణంగా ఇవి వేసవికాలపు శెలవుల తర్వాత జూన్ నెలలో ప్రారంభం అవుతాయి. చెరకుగడలను కోసేవారు వారి పిల్లలు. క్రషింగ్ కాలంలో వలస వస్తారు. ఈ క్రషింగ్ పని అక్టోబర్, నవంబర్ మధ్యలో ఉంటుంది. ఈ వలస క్రమంలో వారి పిల్లలు పాఠశాలలకు వెళ్లరు. తిరిగి మార్చి / ఏప్రిలు నెలల్లో వారి తల్లితండ్రులు తిరిగి వారి గ్రామాలకు వెళ్లేవారు. వారు స్కూలుకు హాజరుకారు. ఈ కారణంగా వారి పిల్లలు చదువును కొనసాగించలేక నిలుపుదలకు (Dropouts) గురి అవుతున్నారు. ఈ వలస కాలంలో (ఆరునెలలు) షక్కర్ శాలలో క్లాసులు నిర్వహించబడతాయి. పిల్లలు సమయాని అనుకూలంగా ఫ్యాక్టరీలకు సమీపంగా నిర్వహించడతాయి. కాబట్టి వీటిని "రెండవ సెమిస్టరు పాఠశాలు" గా పిలుస్తారు.



**ఆరుబయట - పాఠశాల**

ఈ అధ్యయనం ద్వారా సార్వజనీన ప్రాథమిక విద్యను (UEE) ఈ కిందివిధంగా నిర్వచించవచ్చు.

పిల్లల ప్రత్యేక అవసరానికి, స్థలానికి తగినట్లుగా ప్రతిచోట విద్యను అందుబాటులోకి తీసుకొని రావటమే సార్వజనీన విద్య. (Universalisation of Education means availability of education everywhere according to the specific need of the children and place) భారతదేశంలోని పాఠశాల విద్య ఈ క్రింది దశలలో వర్గీకరించబడినది.

**పూర్వ పాఠశాల విద్య** : 3 - 6 సంవత్సరాల వయసు
**ప్రాథమిక విద్య** : ప్రాథమిక స్థాయి (I-V) 6 - 11 సంవత్సరాల వయసు.
**ప్రాథమికోన్నత విద్య** : (VI-VIII) 11 - 14 సంవత్సరాల వయసు
**మాధ్యమిక విద్య** : (IX-X) 15- 16 సంవత్సరాల వయసు.
**మాధ్యమికోన్నత విద్య** : (XI-XII) 17 - 18 సంవత్సరాల వయసు ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యాస్థాయి ప్రాథమిక విద్య (ఎలిమెంటరీ)గా పిలువబడుతుంది. విద్యాసంబంధిత పిరమిడ్‌లో ప్రాథమిక విద్య అత్యంత కీలకమైనది. కాబట్టి 10వ పంచవర్ష ప్రణాళికలో 'సర్వశిక్షా అభియాన్' అన్ని ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలను విస్తరింపచేసి సార్వజనీన విద్య ఒక అభివృద్ధి మార్గంలో వేగవంతం చేసింది.

**సార్వజనీన విద్య దాని కోణాలు (Aspects)**

ప్రతి ఒక్కరూ తాము విద్యావంతులుగా మారటానికి సమాన అవకాశాన్ని కల్పిస్తూ విద్యను అందుబాటులోనికి తీసుకొని రావటమే సార్వజనీన ప్రాథమిక విద్య. ఇందులో మూడు ముఖ్యాంశాలు ఉన్నాయి.




పటం: 5.1

**ప్రాథమిక విద్య:**

- **సార్వజనీన అందుబాటు, నమోదు:** విద్యార్థులకు సులభంగా అందుబాటులో ఉండేటట్లుగా భారత ప్రభుత్వం ఇటీవల ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయటానికి ప్రమాణాలికలు తయారుచేసింది. ఒక స్కూలు పరిధిలోని నిర్ణిత ప్రాంతంలో సంవత్సర ప్రారంభంలో ఆ స్కూలు వారు ఆ ప్రాంతంలోని కుటుంబాలను సర్వే చేస్తారు. స్కూలులో చేరటానికి తగిన వయసుగల పిల్లలు, స్కూలులో చేరని పిల్లలు - వారిని పాఠశాలలో చేర్చడానికి ప్రయత్నం జరపటానికిగాను ఒక జాబితా తయారు చేస్తారు. పాఠశాల ప్రారంభం అయిన తరువాత 'నమోదు వారం' ను నిర్దేశించి పై జాబితాలోని పిల్లలందర్ని నూటికి నూరుశాతం పాఠశాలలో నమోదు అయ్యేలా చూస్తారు.

- **హాజరు, నిలుపుదల:** పిల్లలను పాఠశాలలో 'నమోదు' చేయుటం కంటే వారిని ప్రాథమిక విద్య పూర్తి అయ్యేవరకు 'నిలుపుదల' చేయటం 'చాలా పెద్ద సమస్యాత్మకమైన అంశం' అని ఇటీవలి కాలంలో గుర్తించటం జరిగింది. కాబట్టి 14 సంవత్సరాలు వచ్చేవరకూ పిల్లలను స్కూలులో 'నిలుపు చేయటం' చాలా ముఖ్యం. అందువల్ల వారికి ప్రతిరోజు హాజరు అలవెన్సులు, ఉచిత రవాణా పాస్, ఉచిత మధ్యాహ్న భోజనం పొందేలాగు సౌకర్యాలను కల్పిచటం, నూతన పద్ధతులలో బోధన అనుసరించటం ద్వారా హాజరు శాతం పెంచవచ్చు.

- **ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్య** అంటే 'ప్రామాణిక' విద్య ను అందించటం. ప్రతి శిశు వు అతని సామర్థ్యాలను అనుసరించి కనీస స్థాయి అభ్యసనం (Minimum Level of Learning MLL) సాధించేలా చూడాలి. దీనితో పాటుగా మౌలిక సదుపాయాలు పెంపొంచటం, కనీస త్రాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, ఉపాధ్యాయ శిక్షణ, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి మొదలగునవి కూడ గమనించాలి.

Notes

**కృత్యం - 1**

ఉదాహరణకు, సాజిద్, అతని చెల్లెలు ప్రతి శనివారం స్కూలు మానేస్తున్నారనుకొండి అడిగితే ఏదో ఒక అబద్ధపు కారణం వారి టీచర్స్‌కు చెపుతున్నారు అనుకోండి. ఒక టీచరుగా వారు స్కూలుకు రాకపోవటానికి తగిన కారణం తెలుసుకోవటానికి మీరు తీసుకొనే మొదటి చర్య ఏమిటి?

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 5.3 వివిధ రాష్ట్రాలలో ప్రాథమిక విద్యకై రూపొందించబడిన ప్రాజెక్టు

21 శతాబ్దంలో ప్రవేశించక ముందే భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా పథకం1986, ప్లాన్ ఆఫ్ ఏక్షన్ 1992 ప్రకారం 14 సంవత్సరాల వయసు వరకు బాలబాలికలందరికి ఉచిత నిర్బంద ప్రాథమిక విద్యను అందించాలని హామి ఇచ్చింది. దీనిని సాధించటానికి సంస్థాపరమైన విధానాలు (Mission Mode) రూపొందిచారు. ఈ ప్రాజెక్టులో స్పష్టంగా నిర్వచించబడిన లక్ష్యాలు, పరిధి, మరియు అమలు జరుగవలసిన నిర్దిష్టకాలం, గమ్యాలు, సాధించవలసిన ఫలితాలతో ప్రతి స్థాయిలోను లభించే సహాయ సహకారాలతో రూపొందించబడినవి.

**5.3.1. ఉత్తరప్రదేశ్ బేసిక్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు:** Uttar Pradesh Basic Education Project:UP-BEP) 1993లో ప్రపంచ బ్యాంకు సహాయ సహకారాలతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 'బేసిక్ ఎడ్యుకేషన్' ప్రాజెక్టును ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్టును అమలుపరిచే బాధ్యతను ఒక సొసైటీకి అప్పగించారు. ఆ సొసైటీ "సభీ కేలియే శిక్షా పరియోజనా పరిషద్" (యూపి అందిరికీ విద్య ప్రాజెక్టు బోర్డు).

**ఈ ప్రాజెక్టు లక్ష్యాలు:**

- ప్రాథమిక విద్యను సార్వజనీనం చేయటం. ఈ ప్రాజెక్టు 14 సంవత్సరాలలోపు బాలబాలందరికి సార్వజనీన ప్రాథమిక విద్యను అందించడానికి, అందుబాటులోకి తీసుకురావడానికి సంకల్పించింది. అందరు, దీనిలో పాల్గొని ప్రాథమిక విద్యను నియత, అనియత విద్యల ద్వారా పొందటానికి అవకాశం కల్పిస్తుంది.
- కనీస అభ్యసనస్థాయి (MLL) ను సార్వజనీనం చేయటం, సాధించడం.
- యువతలో విద్యను, నైపుణ్యాభివృద్ధిని అందించడం.
- మహిళాసాధికారికత, విద్యా అవకాశాలలో లైంగిక సమానత్వం.
- SC, ST పిల్లలకై విద్యాసమానావకాశాల కల్పన.

**సంవిధానాలు** (Strategies): ఈ ప్రాజెక్టు చేపట్టిన వివిధ సంవిధానాలు.
రాష్ట్ర, జిల్లాస్థాయిలలో ఒక బలమైన చట్రాన్ని విద్యాప్రణాళిక, నిర్వహణలకు నిర్మించటం వృత్తిపరమైన చేయూత నివ్వటానికి ఒక రాష్ట్ర సంస్థ నిర్మించటం. వివిధ బేసిక్ విద్యా అభివృద్ధి కార్యక్రమాలను మూల్యాంకనం, నిర్వహణలను చేపట్టటం.

పూర్వ బాల్య విద్య కరికులమ్ మరియు పాఠ్యగ్రంధాలను పునరావలోకనం, వృత్యంతర శిక్షణ, స్త్రీ, బాలికల విద్య, పాఠశాల నిర్వహణను బలోపేతం చేయటం, ప్రామాణిక విద్యను అందించటం. రాష్ట్రాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలను నిర్మించటం ద్వారా బేసిక్ విద్యను అందుబాటులోకి తీసుకొనిరావటం (ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో) స్కూలులో చేరని పిల్లలకి అనియత విద్యావృద్ధికి చేయూతనివ్వటం, దానిని పునర్నిర్మించటం.

**కార్యకలాపాలు** సంస్కృతి, సమాచారం పై విద్యాకార్యకలాపాలు.
**సైన్స్, పరిసరాలు.**
**సాంఘిక న్యాయంపై ఒక అవగాహనకలుగ చేయడం అమలు పరచేవిధానం:** ఉత్తరప్రదేశ్‌లో 63 జిల్లాల్లో 10 జిల్లాలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టును కేంద్రీకరించటం. ఉత్తరాఖండ్‌తో సహా ఆ జిల్లాలు: వారణాసి, అల్హాబాదు, బాండా, ఎత్వా సీతాపూర్, అలీఘర్, షహరాన్‌పూర్, గొరఖ్‌పూర్, పౌరీ, నైనిటాల్.

**5.3.2 బీహార్ విద్యా ప్రాజెక్టు** (BEP): రాష్ట్రాలలో ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యాభివృద్ధికై సార్వజనీన విద్యను లక్ష్యంగా చేసుకొన్నది. ఈ ప్రాజెక్టు UP-BEP ఫలితాలపై ఆధారపడి ఉంది. ఈ ఏజెన్సీ UP-BEP అమలుకు బాధ్యత వహిస్తుంది. అంటే UP బేసిక్ శిక్షాపరిషద్ ఈ BEP బాధ్యతను చేపట్టింది. యూనిసెఫ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు బీహారు గవర్నమెంట్ కలిసి ఈ ప్రాజెక్టులను చేపట్టాయి. ఈ ప్రాజెక్టువెనుకబడిన వర్గ ప్రజలైన SCs/STs, మహిళలకు ప్రాధాన్యత ఇస్తుంది. ప్రారంభంలో కేవలం 'అందరికి విద్య' ద్వారా నిధులు అందించబడి కేవలం మూడు జిల్లాలలో (రాంచీ, రోహితాస్, మరియు వెస్ట్‌చంపారన్‌లలో) 1991-92లో ప్రారంభించబడి 1992-93లో మరి 4 జిల్లాలకు విస్తరించబడినది.

**ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యాలు:**

- 14 సంవత్సరాలు వయసు పిల్లలకు అందరికి ప్రాథమిక విద్యను అందుబాటులోకి తీసుకురావటం, సార్వజనీన కనీస అభ్యసన స్థాయి సాధనలను కలిపి ఈ ప్రాజెక్టు సార్వజనీన ప్రాథమిక విద్యా లక్ష్యంగా ఏర్పరచుకున్నారు.
- మహిళలకు సమాన అవకాశాల కల్పన, సాధికారత లక్ష్యంగా విద్యావ్యవస్థ దృష్టి పెట్టుగొన్నారు.
- నిమ్న వర్గాల సాంప్రదాయక వర్గాలు, అతి బీదవారి పిల్లలు, వయోజనులకు సమాన విద్యా అవకాశాల కల్పనకై తగిన చర్యలు చేపట్టటం.
- విద్యార్థుల హాజరును పెంచటానికి, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను ముఖ్యంగా బాలికలు, SC విద్యార్థుల విషయంలో తగ్గించటం.

**సంవిధానాలు:**

- సుమారు 11,000 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను నిర్మించటం.
- 16,000 మంది అదనపు టీచర్ల నియామకం.
- కొత్తగా చేరిన ఉపాధ్యాయులకు శిక్షణ.
- కొత్తగా ఏర్పాటు చేసిన స్కూల్సులో అవసరమైన పరికరాలను అందించడం.
- పార్టిసిపేటరీ ప్రణాళిక, అమలు.
- మహిళాసమాఖ్యను అమలు చేయటం

**కార్యకలాపాలు:**

- గ్రామ విద్యాకమీటీలను, కమ్యూనిటిలను నిమగ్నం చేయుట మొదలగు వాటి నిర్వహణ, - ఇది గ్రామస్థాయిల నుండి అమలు జరుగుతుంది.
- NGO ద్వారా అనియత విద్య.

**రాష్ట్రస్థాయిలో వర్క్‌షాప్‌ల నిర్వహణ:** విద్యార్థుల కనీస అభ్యసన స్థాయిని పెంచడానికి గాను అవసరమైన వ్యక్తులకు, ప్రాథమిక విద్యా టీచర్సుకు తగిన శిక్షణను అందించటం.

- జిల్లాస్థాయిలో మహిళాభివృద్ధికై ఒక "కోర్ గ్రూప్"ను ఏర్పాటు చేయుటం.

**నమోదు చర్యలు:**

**పోస్టరు వర్క్‌షాప్:** గ్రామీణ లైబ్రరీల విస్తరణ మొ.నవి.

- విద్యావిభాగంలో ఒక కంప్యూటరైజేడ్ మానీటరు సిస్టమ్ ఏర్పాటు.
- మహిళాసమాఖ్య: పాఠశాలలో జవాబుదారీతనాన్ని (Accountability) నిర్వహించటం. ECCE మరియు NFE సెంటర్స్ మేనేజిమెంట్‌వారు క్రియాశీల పాత్రను వహించడం, టీచర్లకు సహాయం చేయటం, VEC లో పాల్గొనటం.

**ఆచరణ:** నిర్వహణ నిర్మితులను రాష్ట్ర / జిల్లాస్థాయిలలో ఏర్పాటు చేయటం. మహిళాసాధికారికత, విస్తృతంగా సాంఘిక సేవలను అందించటం, బేసిక్ విద్యలో జాతీయ / అంతర్జాతీయ అభిరుచులను సమీకరించుట, మొదలగునవి. జనాభాను, నమోదును అనుసరించి క్లాస్‌రూముల ఎంపిక, గ్రామీణ స్థాయి, మైక్రో ప్రణాళికలు మొదలగువాటిని నిర్ణయిస్తుంది. ప్రాజెక్టు పర్యవేక్షణ - ఇది సంవత్సరానికి రెండుసార్లు జరుగుతుంది. ఈ పర్యవేక్షణను UPBEP- మరియు జిల్లా ప్రాథమిక విద్యాప్రాజెక్టు - కలసి నిర్వహిస్తాయి.

ప్రస్తుతం ఈ నిర్దేశించబడిన ప్రాజెక్టు 12జిల్లాలలో UPBEP-I చే చేపట్టబడుతున్నది.

### 5.3.3 లోక్ జంబుష్

లోక్ జంబుష్ - 'అందరికి విద్య' కొరకు ప్రజా ఉద్యమం. ఇది 1992లో రాజస్థాన్ ప్రభుత్వం "స్వదేష్" ఇంటర్‌నేషనల్ డవలప్‌మెంట్ అథారిటీ (SIDA) వారి సహాయంతో చేపట్టింది.

సార్వజనీన ప్రాథమిక విద్యా ముఖ్య లక్ష్యాన్ని సాధించటం కొరకు చేపట్టబడినది. నియత, అనియత విద్యల ద్వారా సంతృప్తికరంగా కార్యక్రమాలను సాధించుటకు ఈ ప్రాజెక్టును చేపట్టారు. 'సాక్షరత అక్షరాశ్యత' (Functional Literacy) దీని లక్ష్యం.
ఈ ప్రాజెక్టు ముఖ్యంగా బాలికల విద్య అభివృద్ధిని నొక్కి చెపుతుంది. (దీని ఉద్దేశ్యం)

అక్షరాశ్యత కలిగిన తరువాత కార్యకలాపం (Post Literacy) కొనసాగింపు విద్యలకై నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయుట, ఈ కార్యకలాపాలకై ప్రజాసమీకరణ, దీని తక్షణ లక్ష్యాలు.

**ప్రాజెక్టు యొక్క లక్ష్యాలు:**

- 'అందరికి విద్య' అన్న లక్ష్యాన్ని 2000 ప్రజా సహకారం భాగస్వామ్యం ద్వారా సాధించడం.
- ఆడపిల్లలు, మహిళల విద్యపై శ్రద్ధచూపి వారి నమోదును పెంచటానికి నిశ్చయించడం.
- సమానత్వం కొరకు విద్యను సాధనంగా చేసికొని మహిళా సాధికారికతను సాధించడం.
- 15-35 సంవత్సరాల వయస్సు వారి బృందాలలో, స్త్రీ పురుషులిద్దరిలో 3 ను వారి జీవితాలను మెరుగు పరచుకోవటానికి వీలుగా అక్షరాశ్యత శాతాన్ని 80% వరకు పెంచటం.
- అభ్యసన ప్రక్రియలో గుణాత్మక అభివృద్ధిని తీసుకొని రావటానికి అవసరమైన సహాయక బృందాలను, శిక్షణా వ్యవస్థను, సాంకేతిక వనరులను సృజించటం.
- ప్రక్రియలో భాగస్వాములైన వారందరు సేకరించిన వివరాలన్నీ ఒకేవిధంగా పారదర్శకంగా ఉండేటట్లు చూడటం.

**ముఖ్యాంశాలు:**

- విద్యాభివృద్ధిని సమీక్షించటానికి గాను ఏర్పాటు చేయబడిన కమీటీకి సాధికారత కలుగుచేసి తగిన కార్యక్రమాలు చేప్పట్టడానికి గాను ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- గ్రామస్థాయిలో స్కూల్ మాపింగ్, మైక్రోప్లానింగ్‌లో జంబుష్ యొక్క నిర్వహణ కార్యకలాపాలకు ప్రతినిధ్యం వహించాలి. ఇందులో సాంఘిక ప్రోత్సాహకారులు (Social Animators) ఉపాధ్యాయులు మరియు లోక్‌జంబుష్ కార్యకర్తలు ప్రతిశిశు వు ఆమె లేక అతని పేరున అభివృద్ధిని గమనించి విద్యాభివృద్ధిని అంచనా వేస్తారు.

**సంవిధానాలు:**

- అట్టడుగు స్థాయిలోని అభివృద్ధి యంత్రాంగమైన - ప్రేరక్‌దళ్, భవన్ నిర్మాణ్ కమిటి, జిల్లా విద్యాకమిటీ, క్లస్టర్, ఖండ్‌స్టారియా శిక్ష ప్రధాన్ సమితి, (బ్లాక్ లెవెల్ ఎమ్‌జిటి), బ్లాక్ స్టీరింగ్ గ్రూప్స్ (బ్లాక్ చోదక బృందాలు) మొదలగునవి. పిరిమిడ్ ఆఫ్ ట్రైల్‌గా 5 బ్లాకులలో మానిటర్ ప్రాంగణాలను నిర్వహించి విద్యాభివృద్ధికి సహాయం చేస్తాయి.
- మహిళలు పాల్గొనటానికి 'అధ్యాపికామంచ్' ఏర్పాటు చేయటం జరిగింది.
- 'మాట్రిక్స్ సిస్టమ్' (Matrix System) నిర్వహణలను అన్ని స్థాయిలలో ఏర్పాటు చేసి వర్కింగ్ స్థలాలలో బాధ్యతలను పెంచడానికి ఏర్పాటు చేస్తారు.

- ప్రతి నెల క్లస్టర్ స్థాయిలోను, బ్లాక్ స్థాయిలోను రివ్యూప్లానింగ్ మీటింగ్స్ నిర్వహించబడి పనిని సమీక్షించి, మరుసటి నెలకు అవసరమైన ప్రణాళిక తయారు చేస్తారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో కూడ 2-3 RPM లు పునరావృతం చేస్తాయి.

**ప్రవేశోత్సవ్ (Praveshotsav) :** పిల్లల్లోను, పాఠశాలలోను, సమాజంలోను విద్యపట్ల ఒక అనుకూల దృక్పథాన్ని కలుగచేసి సృజనాత్మక వాతావరణాన్ని కలుగ చేసే ఒక కార్యక్రమం.

**కార్యకలాపాలు:** ఈ ప్రాజెక్టు చేపట్టిన కార్య కలాపాలను ఈ క్రింది పటం లో చూపడమైనది.

| | |
|---|---|
| గిరిజనుల పిల్లలకై హాస్టల్లు ఏర్పాటు | సుదూర ప్రాంతాలలోనివశించే వారి పిల్లల్లో, ఆయా ఋతువులను బట్టి వలస వెళ్ళే వారి పిల్లల అవసరాలను గుర్తించటం. |
| మహిళా శిక్షక్ విహార్ | గ్రామీణ ప్రాంతాలలోని 15 + వయసుగల బాలికలకు రెసిడెన్షియల్ కోర్సులు ఏర్పాటు చేయటం ద్వారా గృహ వాతావరణాన్ని సృష్టించి గుణాత్మక విద్యను అందించటం. |
| బాలిక శిక్షక్ విహార్ | నియత విద్యావిధానంలో చేరటానికిగాను 9 + వయసు ఉన్న ఆడపిల్లలకు 6 నుండి నెలల శిక్షణ ఇవ్వటానికి ఏర్పాటు చేయబడిన రెసిడెన్షియల్ క్యాంపు. |
| ముక్తాంగన్ | బారన్‌లోని కిషన్‌గంజ్ బ్లాకులోగల ఖిండేలా క్లస్టర్ -ఈ ప్రొగ్రాం గిరిజనుల పిల్లలకోసం ఏర్పాటు చేయబడినది. |
| మద్రాస్సా | భరల్‌పూర్‌లోని మైనారిటీ పిల్లల విద్యావకాశాలను బలోపేతం చేయటానికి ఏర్పాటు చేయబడినది. |
| సహజ శిక్షక్ కేంద్రం | పనిచేసే పిల్లల అవసరాలను తీర్చడం కోసం ఏర్పాటు చేయబడిన ఒక సంస్థాగత ఏర్పాటు అనియత విద్యా కార్యక్రమం. |
| పాఠశాల ఆరోగ్య కార్యక్రమం | పాఠశాల పిల్లలలో ఆరోగ్యం పట్ల చైతన్యం కలిగించు ఒక కార్యక్రమం |
| అంగన్‌వాడి సెంటర్లు | పూర్వ పాఠశాల విద్య (ప్రీ ప్రైమరీ విద్య) ను బలోపేతం చేయటానికి ఏర్పాటు చేయబడిన కార్యక్రమం. ఇది ప్రాథమిక విద్య మరియు UP చే నిర్వహించబడుతున్న 'NGO విహాన్ '(NGO Vihan)' 245 అంగన్ వాడి కేంద్రాలతో సంబంధం కలిగి ఉంటుంది. |

పటము 5.2 - లోక్‌జంబుష్ ముఖ్య కార్యకలపాలు.

**5.3.4 శిక్షాకర్మీ ప్రాజెక్టు:** శిక్షా కర్మీ ప్రాజెక్టు రాజస్థాన్ ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన ఒక విద్యాకార్యక్రమం. రాజస్థాన్ శిక్షాకర్మీ బోర్డు ద్వారా 1987లో స్వదేశి ఇంటర్ నేషనల్ డవలెమెంట్ అధారిటికి సహాయంతో ఏర్పాటు చేయబడినది.

సార్వజనీన ప్రాథమిక విద్యకు ఆటంకంగా ఉన్న ఉపాధ్యాయులగైర్ హాజరును ఈ ప్రాజెక్టు పరిశీలిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలోని ఏకోపాధ్యాయ పాఠశాలలో ఆ ప్రాంతంలో నివశించే 2 వ్యక్తులు లేదా విద్యావర్కర్లు కలిపి నియమించడంనే శిక్షాకర్మీ అంటారు.

ఈ శిక్షాకర్మీలో నియమించే టీచర్లలకు ఏ విధమైన కనీస విద్యార్హతను నిర్ణయించలేదు కాని వారు ఎన్నికైన తరువాత తగిన శిక్షణనను విద్యార్హతను కలుగ చేసి వారు సమర్థులైన టీచర్లుగా తయారు కొవడానికి అవసర సహాయాన్ని అందిస్తారు.

గ్రామీణ సమాజంలో వెనుకబడిన వర్గాల విద్యాసేవలకై పంచాయతి సమితి సహాయం తప్పనిసరి. దానితోపాటు శిక్షా కర్మిసహాయోజి, సబ్జెక్ట్ స్పెషలిస్టు, ప్రభుత్వేతర సంస్థలు మరియు గ్రామీణ కమ్యూనిటీలు - అన్ని ఈ ప్రాజెక్టు లక్ష్యాలు నెరవేరటానికి కృషి చేస్తాయి.

**కార్యకలాపాలు:** ఈ క్రింది పటంలో (5.3) ఈ ప్రాజెక్టుచే నిర్వహించబడు కార్యకలాపాలు రికార్డు చేయబడినాయి.




పటం : 5.3 శిక్షా కర్మీ ముఖ్య కార్యకలాపాలు

### కృత్యం - 2

మీ ప్రాంతంలో స్కూలులో చేరని పిల్లల కోసం పనిచేస్తున్న సంస్థను సందర్శించి ఈ కింది అంశాలపై ఒకరి పోర్టును తయారు చేయండి.

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

సాధారణ సమాచారం సంస్థపేరు, అడ్రసు, ఫోన్ నెం. పని చేసే ప్రాంతం, తరగతులసంఖ్య, విద్యార్థుల సంఖ్య.

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

--------------------------------------------------------------------------------

**ప్రాజెక్టు లక్ష్యాలు:**

- సార్వజనీన ప్రాథమిక విద్య, సార్వజనీనంగా 14సంవత్సరాలలోపు బాలబాలికలందరికి ప్రాథమిక విద్యనందిచే ఒక కంపొజిట్ కార్యక్రమం.
- కనీస అభ్యసన స్థాయిని అందించటం.
- సమానత్వ సాధనా లక్ష్యం కొరకు విద్యావ్యవస్థను రూపుదిద్దుట.
- మహిళలు - వారి సాధికారికత.
- సమాన విద్యావకాశాల కల్పనకై అవసరమగు చర్యలు - ఈ క్రింది వర్గాలకు.
- వయోజనులు, నిమ్న వర్గాల పిల్లలు, సాంప్రదాయక సమాజాల కొరకు
- అతి పేదవారైన సమాజిక వర్గాల కొరకు
- అతి హీనమైన నమోదు మరియు డ్రాప్ అవుట్ అయ్యే పిల్లలు, ముఖ్యంగా బాలికల కొరకు

**సంవిధానాలు:**

- ప్రతి 6 నెలల కొకసారి SIDA చే ఏర్పాటు చేయబడిన మానిటరింగ్ కమిటి శిక్షాకర్మి ప్రాజెక్టును సమీక్షిస్తుంది.
- క్షేత్రపరిశీలన విధానాలపై ఆధారపడిన, ఏకాభిప్రాయ (ఏకీకృత) నిర్ణయాలు తీసుకోవటం, హెచ్చు వికేంద్రీకరణ, ఎక్కువ సామాజిక ప్రమేయం.
- లైంగిక సాంఘిక చైతన్యాన్ని పెంపొందిచటం.

**ఆచరణీయత :**

ప్రాజెక్టు డైరెక్టరుతో కలసి రాజస్థాన్ ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు కలసిమెలసి ప్రాజెక్టును, రూపొందించి, నిర్వహించి SKP శిక్షితులకు ట్రైనింగ్ అందించుట, శిక్షకర్మీకి శిక్షణ అందిస్తారు. రాష్ట్రస్థాయికి చెందినదా? లేక జాతీయ స్థాయి? లక్ష్యాలు, ఉన్నత కార్యకలాపాలు (విద్యాపరమైనవి - సహపాఠ్య కార్య కలాపాలు)

## 5.5 కేస్ స్టడీ: మహారాష్ట్రలోని వివిధ ప్రాజెక్టులు

ప్రస్తుతం మనం భారతదేశ రాష్ట్రాలలో, సార్వజనీన ప్రాథమిక విద్య అమలు జరుగుతున్న ఒక రాష్ట్రం యొక్క వివిధ ప్రాజెక్టుల కేస్‌స్టడీస్‌ని పరీక్షిద్దాం. మనం మహారాష్ట్రంను ఎన్నుకొని మీ రాష్ట్రంతో సంబంధించి పరిశీలిద్దాం.

మహారాష్ట్రలో గుణాత్మకమైన - పరిమాణాత్మకమైన ప్రాథమిక విద్య అభివృద్ధి, ఆచరణీతలకు సంబంధించిన అనేక ప్రాజెక్టు సార్వజనీన ప్రాథమిక విద్యను మహారాష్ట్రలో సాధించాయి.

ప్రాథమిక విద్య:- మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ ప్రాజెక్టులు ఈ కింది విధంగా ఉన్నాయి.

### 5.3.5 మహారాష్ట్రవంటి రాష్ట్రాల కోసం నిర్దేశించబడిన ప్రాజెక్టులు.

### 5.3.5.1 సాంఘికంగా వెనుకబడిన వర్గాల పిల్లల కొరకు నిర్దేశించబడిన ప్రాజెక్టులు.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, సంచార వర్గాలు, గిరిజనులు సాంఘికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు. వెనుకబడిన వర్గాల బాలబాలికల సంక్షేమం కొరకు మహారాష్ట్ర ప్రభుత్వం ఈ కింది ప్రాజెక్టులు చేపట్టింది.

- → పదవతరగతి వరకు ఉపకారవేదనం (Stipend)
- → ఉచిత యూనిఫాం, పుస్తకాలు
- → వసతి గృహాలు
- → ప్రభుత్వం ప్రయివేటు హాస్టళ్ళు
- → NCERT వారు నేషనల్ బోర్డ్ ఆఫ్ టాలెంట్ రిసెర్చ్ ప్రవేశపెట్టి SC మరియు ST పిల్లలకు మాధ్యమిక విద్య పూర్తి అయ్యేవరకు ఉపకార వేతనం ఇస్తున్నారు.
- → హాజరు అలవెన్సులు
- → ఆశ్రమ పాఠశాలలు
- → బుక్ బాంక్ స్కీములు.

### 5.3.5.2: బాలికల కొరకు స్కీములు

కుటుంబం, సామాజిక శ్రేయస్సుకు బాలికలవిద్య చాలా ముఖ్యం. బాలికల విద్యకొరకు మహారాష్ట్ర ప్రభుత్వం అనేక స్కీము ప్రవేశ పెట్టింది.

- **హాజరు అలవెన్సులు:** I- IV నుండి బాలికల డ్రాప్‌అవుట్‌ను తగ్గించడానికి వెనుకబడిన వర్గాల బాలబాలికలకు, 75% అంటెండెన్స్ ఉన్న వారికి రోజుకు ఒక రూపాయి అలవెన్స్‌గా ఇస్తున్నది.

- అహోల్యాబాయి హెూల్కారులు అందజేసే ఉచిత రవాణా స్కీం 1997లో మహా రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అమ్మాయిల కొరకు ఉచిత రవాణా సౌకర్యాలు అందచేసింది. అందువల్ల బాలికలు విద్యావకాశాలు కోల్పోలేదు.

- **మాతృభోధన్ ప్రాజెక్టు :** సార్వజనీన ప్రాథమిక విద్య లక్ష్యాన్ని సాధించడం కోసం గ్రామీణ ప్రాంతాలలో పిల్లల తల్లులను విద్యావంతులను చేయటం, వారి ఆరోగ్యాన్ని, వ్యక్తిగత అభివృద్ధిని పెంచడానికై చేపట్టిన ప్రాజెక్టును మాతృప్రబోధన్ ప్రాజెక్టు అంటారు.

- **ఆర్మీ స్కూలు:** మహారాష్ట్రలోని బాలికలను ఉత్సాహపరచడానికి మహారాష్ట్ర గవర్నమెంటు నాసిక్ వద్దగల భోర్ (Bhor) లో ఒక ఆర్మీస్కూలును స్థాపించింది. వారికి స్టైఫెండ్‌ను ఈయటమేకాక శారీరకంగా బలంగా ఉన్న వారికి శిక్షణ కూడా ఇస్తారు.

- **సముష్ నివాసీ స్కూలు:** సుదూర ప్రాంతాలలో గల ఆడపిల్లలు స్కూలుకు రావటం కష్టం గనుక సముష్ నివాసీ స్కూల్సును వారికి దగ్గర ప్రాంతాలలో ప్రారంభించారు.

**5.5.5.3: ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకై స్కీములు:** సమాజంలో ప్రతి । కులంలోను, మతంలోను ఆర్థికంగా బలహీనంగా ఉన్న ప్రజలు ఉన్నారు. వారి పిల్లలను వారు విద్యకై పాఠశాలకు పంపలేరు. బీదరికం కారణంగా వీరి పిల్లలు స్కూలు మానివేసి పనికి పోవలసి వస్తుంది. కుటుంబం కోసం సంపాదిస్తారు.

**ఇటువంటి పిల్లలకోసం కొన్ని స్కీములు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-**

**స్కాలర్‌షిప్పులు (ఉపకారవేతనాలు)-** 1978లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకై మాధ్యమిక స్థాయిలో స్కాలర్‌షిప్పులు ఇవ్వటం ప్రారంభించింది. దీని ప్రకారం బాలురకు 70 రూ లు, బాలికలకు 80.రూ చొప్పున అందిచబడుతుంది.

**E.B.C :-** 1956లో మహారాష్ట్ర గవర్నమెంట్: ఏ విద్యార్థికైతే 75% హాజరు ఉంటే, ప్రతి సంవత్సరం పాస్ అయితే, సాంవత్సరిక ఆదాయం 15,000/- ఉంటుందో వారికి ఈ స్కాలర్‌షిప్‌ను అందజేస్తారు.

**పౌష్టికాహారం:-** 1995లో విలేజిడవలప్‌మెంటు కమిటీ ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. లీసెస్‌లో విద్యార్థి అయితే క్రమం తప్పక స్కూలుకు వస్తే వారికి పౌష్టికాహారం అందించబడుతుంది. సావిత్రిబాయిపూలే పేరెంట్ అడాప్షన్ పథకం:- 1993లో ఈ పథకం ప్రారంభించారు. ఆర్థిక పరిస్థితిలకారణంగా స్కూలు మానివేసే పిల్లలకు ఈ స్కీము వర్తిస్తుంది. ఈ స్కీమును అనుసరించి ప్రిన్స్‌పాల్‌గాని, ఆఫీసర్స్, సమాజంలో ఏ వ్యక్తి అయినా బాలికను దత్తత తీసుకొని ప్రతి నెలకు కనీసం 30రూ లు 7 వ తరగతి వచ్చేవరకు ఇవ్వాలి.

**బుక్ బ్యాంక్ పథకాలు:-** స్కూలు పిల్లలు ఉచితంగా పుస్తకాలు పొందుతారు. కొత్త విద్యాసంవత్సరం తరువాత తిరిగి తీసుకొంటారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంకాగానే తిరిగి ఈ కార్యక్రమం పునరావృత్తం అవుతుంది. ఒకటి రెండు తరగతుల పిల్లలకు కొత్త పుస్తకాలు ఇస్తారు. పెద్దక్లాసు పిల్లలకు ఈ బుక్‌బ్యాంక్ పాత పుస్తకాలు తీసుకొని కొత్త పుస్తకాలు ఇస్తారు.

**5.3.5.4: సుదూర ప్రాంతాల పిల్లల కొరకు పథకం:** సుదూర ప్రాంతాలలో నివసించే పిల్లలకోసం 1970లో ఈ స్కీములు ప్రారంభించింది.

పౌష్టికాహార స్కీములు:- 0-6 సంవత్సరాల పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించటం ఈ పథకం లక్ష్యం. అంగన్‌వాడి, బాల్‌వాడి పిల్లలకు ఈ ఆహారాన్ని అందిస్తారు. గిరిజన పిల్లలకు ఈ ఆహారాన్ని వారి శారీరక మానసిక అభివృద్ధికి ఈ పథకం ఉపయోగపడుతుంది. 5వ తరగతి వరకు మధ్యాహ్న భోజనం అందించబడుతుంది.

ఆశ్రమశాల:- డైరెక్టరేట్ ఆఫ్ ట్రైబల్ డెవలెప్‌మెంట్ ఆశ్రమశాలను ఏర్పాటు చేసింది. బీదరికం కారణంగా ఈ సుదూర ప్రాంతాలలోని తల్లితండ్రులు తమ పిల్లల అవసరాలను తీర్చలేరు. ఈ పేదపిల్లలు ఆశ్రమశాలలో నమోదుకాబడతారు. అక్షరాస్యత, వసతి, యూనిఫామ్ ఉచితంగా వీరికి ఇస్తారు. ఈ స్కూల్స్‌లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు క్లాసులు ఉంటాయి. వీటిపై పర్యవేక్షణ, పరిపాలన కూడ నిర్వహించబడతాయి. రెండు విధాలైన ఆశ్రయశాలలు ఉన్నాయి.

**1. బేసిక్ ఆశ్రయ శాలలు** - 1 నుండి 7 వ తరగతి వరకు.

**2. పారా బేసిక్ ఆశ్రమశాలలు** - V నుండి పదవతరగతి వరకు.

**విద్యానికేతన్:-** దీనిని యావత్‌మల్ జిల్లాలోని కేలాపూర్‌లో 1981లో ట్రైబల్ ఏరియాలోని ప్రతిభావంతులైన పిల్లల కోసం స్థాపించారు. వీరికి ఉచిత విద్య అందించబడుతోంది. బాలికల కోసం స్వతంత్ర విద్యానికేతన్ స్థామించబడింది. ఆదివాసీలకోసం అన్ని సంస్థలలో 10 సీట్లు రిజర్వు చేయబడి ఉంటాయి.

**కురాన్‌శాల:** ఇది అనియత విద్యకై ఏర్పాటు చేయబడిన ఒక మొబైల్ పాఠశాల. మొట్ట మొదటి 'కురాన్‌శాల' శ్రీమతి తారాబాయి మొదక్, అనుతాయి వాగ్‌లచే స్థాపించడినది. టీచర్లు పిల్లలతో పాటు అటవీ ప్రాంతలకు వెళ్ళి యాదృచ్ఛిక విద్య ద్వారా (Informal Education) పిల్లలకు శుభ్రత, మందులు, మంచి అలవాట్లు , భాష, వారి జీవన ప్రమాణాన్ని పెంచుకొనే విధానం మొ. నవి బోధిస్తారు.

**శిశు విద్యా ప్రాజెక్టు:** యునిసెఫ్ ఆధ్వర్యంలో మహారాష్ట్రం 1982లో దీనిని ప్రారంభించింది. పిల్లలకు పుస్తకాలు, విద్యపై అవగాహన కోసం రకరకాల బొమ్మలు గల పుస్తకాలను ఇస్తారు. వారి అభివృద్ధిని గురించి చెప్పటానికి పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయబడుతుంది.

**<u>అటవీ భాషలకై ప్రాజెక్టు</u>:** పాఠశాలలోని భాషకు అటవీ భాషలకు చాలా తేడా ఉంటుంది. ఈ ప్రామాణిక భాషను అర్థం చేసుకోవటం అటవిక పిల్లలకు కష్టం అవుతుంది.

ఈ కష్టాన్ని అధికమించడం కోసం రెండు భాషలు ఒకేవిధంగా ఉండాలి. కాబట్టి NCERT పాఠ్యగ్రంథాలను, ట్రైబల్ భాషలో తయారుచేసి, వీరికోసం హ్యాండ్‌బుక్స్ టీచర్స్ కోసం తయారు చేసారు. శిక్షణ కూడ అందిస్తారు.

**5.3.5.5 స్కూలు మానివేసిన పిల్లల కొరకు పథకాలు**

బీదరికం కారణంగా చాలామంది పిల్లలు చదువు మానివేస్తున్నారు. వారిని తరిగి నియత విద్యలో చేర్చడానికి గాని ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను ప్రారంభించింది.

బ్రిడ్జి స్కూల్సు: స్కూలు మానివేసిన పిల్లలు మళ్లీ స్కూలుకురాక పోవటమేకాక చదువు కూడ మర్చిపోతారు. ఇదే ఈ ప్రాజెక్టులోని ముఖ్య ఉద్దేశ్యం. విద్యార్థులు మళ్లీ అదే క్లాసును చదివి తమ విద్యను పూర్తి చేయటానికి అవకాశం కల్పిస్తుంది. ఈ విధంగా 45 రోజులు పూర్తి చేసిన తరువాత తిరిగి రెగ్యులర్ ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలకు వెళ్లటానికి అవకాశం లభిస్తుంది. ఈ స్కూలుకు కేవలం బోర్డింగ్ స్కూలు మాత్రమే, 45 రోజులు మాత్రం సిలబస్ ఉంటుంది. స్కూలు మానివేసిన పిల్లలు ఈ స్కూలుకు వచ్చి వారి వారి క్లాసులు చదువుకొని తిరగి రెగ్యులర్ స్కూలులో చేర్తారు. ఇటువంటి స్కూలును నడిపే వ్యక్తి HSC పాస్ అయివుంటారు. పిల్లలు బ్రిడ్జ్ స్కూలుకు క్రమం తప్పక రావటానికి బఆల కృషి చేస్తారు. బ్రిడ్జ్ స్కూలు విద్యార్థుల అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వం సిలబస్‌ను, పాఠ్య గ్రంథాలను తయారు చేస్తుంది.

**ఇండస్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు:-** బాలకార్మికులుగా చాలామంది పిల్లలు అనేక వృత్తులలో పనిచేస్తూ ఉంటారు. అటువంటి వారి కోసం ఈ స్కీము ప్రవేశపెట్టబడినది. బాలకార్మిక వ్యవస్థను రూపు మాపడం, మరియు వారిని మామూలు విద్యా వ్యవస్థలో చేర్పించడం దీని లక్ష్యాలు. ఈ ప్రాజెక్టును మహారాష్ట్రలోని 5 జిల్లాలలో - గ్గోండియా, అమరావతి, జాల్నా, ఔరంగాబాదు, మరియు ముంబాయిలలో ప్రవేశపెట్టారు. NCERT వాలంటీర్స్‌కు శిక్షణను ఇచ్చే బాధ్యతను తీసుకొన్నది. నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు ఈ ప్రాజెక్టును దేశం మొత్తం నిర్వహిస్తుంది. N.C.L.P ప్రమాదకరమైన ప్రాంతాలలో అంటే ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, హొటల్సు మొదలగు ప్రాంతాలలో పనిచేసే బాలకార్మికుల సమాచారం సేకరించే బాధ్యత వలంటీర్లదే. 5 నుండి 8 సంవత్సరాల వయసున్న పిల్లలను రెగ్యులర్ స్కూలులోను మరియు 9- 13 సంవత్సరాల వయసున్న పిల్లలను ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్స్‌లో మరియు వారిని స్కాలర్‌షిప్స్ ఇచ్చి రెగ్యులర్ స్కూలులో చేరేవిధంగా ప్రోత్సహించాలి. 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రొఫెషనల్ శిక్షణను స్కాలర్‌షిప్స్‌ను ఇవ్వాలి. వారు విద్యను కొనసాగించే విధంగా ప్రోత్సహించాలి.

50 మంది విద్యార్థుల కొరకు ప్రతి ప్రాంతంలో ఒక సెంటర్ ప్రారంభించాలి. ఈ సెంటర్‌లోని విద్యార్థులు వివిధ వయసుగలవారై ఉంటారు. కాబట్టి బోధించేటపుడు విద్యార్థులకు వివిధ బృందాలుగా విభజించవలసి ఉంటుంది. అది విద్యార్థులకు సులభదాయకంగా ఉంటుంది. విద్యార్థులందరూ పనిపూర్తి అయిన తరువాత వస్తారు. కాబట్టి అనేక విధాలైన కార్యక్రమాలు చేపట్టి, బోధనోపకరణాల సహాయంతో బోధించి వారికి చదువుకోవాలన్న ఆసక్తిని కలుగచేయాలి.

**షక్కర్‌శాల:-** ఈ షక్కర్‌శాలలు చెరుకును కట్‌చేసే కార్మికుల పిల్లలకోసం వారి వలస ప్రాంతాలలో ఏర్పాటు చేసి ప్రాథమిక విద్యను అందిస్తారు. దీర్ఘకాలం పిల్లల తల్లితండ్రులు ఫ్యాక్టరీ ప్రాంతాలకు వలస వస్తారు. కాబట్టి వారి పిల్లలు చదువును కోల్పోకుండా వారి విద్యను కొనసాగించటానికి ప్రత్యేక సదుపాయాలు కలుగచేస్తారు. ఇవే 'షక్కర్ శాలలు'. ఈ శాలలు కార్మికుల పిల్లలు వారి విద్యను కొనసాగిండానికి ఉపయోగపడతాయి.
వీటిని సెకెండ్ సెమిస్టర్ పాఠశాలలు అంటారు. కారణం అవి సంవత్సరం మొత్తం పనిచేయకపోవటమే . విద్యాసంవత్సరంలో రెండవ భాగంలో మాత్రమే ఇవి పనిచేస్తాయి.

**కేప్ ప్రాజెక్టు:** 6 నుండి 14 సంవత్సరాల వయసుగల స్కూలు మానివేసిన పిల్లలకోసం మహారాష్ట్ర గవర్నమెంటు 1981లో యూనిసెఫ్ సహాయంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. దీనిని అందరికి ప్రాథమిక విద్య అని పిలుస్తారు. 20-30 మంది విద్యార్థులతో దీనిని కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్‌కు అనుబంధంగా ఒక స్వయం అభ్యసన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. స్కూలు మానివేసిన విద్యార్థులు దానిలో చేరి వారి సౌకర్యం ప్రకారం పార్టుటైం క్లాసులకు హాజరు అవుతారు. వారు స్వయం అభ్యసనం ద్వారా విద్యను అభ్యసిస్తారు.

**రెమెడియల్ బోధనా తరగతులు:** చదువుపైన దృష్టిని కేంద్రీకరించని విద్యార్థులకు ఈ తరగతులు కనీస అభ్యసన స్థాయిని సాధించడానికి సహకరిస్తాయి. బ్రిడ్జ్ స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులు ఎమ్. పూలే హోమ్ యోజనలో చదువుకుంటున్న పిల్లలు చదువులో వెనుకబడి ఉండేవారు. వారి కోసం ఈ బోధనా తరగతులను ఏర్పాటుచేసారు.

**వస్తిశాల (Vastishala) :** కొండప్రాంతాలలోను, అటవీ ప్రాంతాలలోను మరియు మారుమూల ప్రాంతాలలోను ఒక కీ.మయ. పరిధిలో పాఠశాల లేని ప్రాంతాలలో ఏర్పాటుచేయబడిన ప్రాథమిక పాఠశాలలు "వస్తి శాలలు". వీటిలో 1 నుండి 4 తరగతుల వరకు సిలబస్‌ను బోధిస్తారు. 1 నుండి 4 తరగతుల వరకు కనీసం 15 మంది విద్యార్థులు నమోదు కవాలి. దీనికి ఆవరణ గ్రామ పంచాయతి చేత ఇవ్వబడుతు,ది. 'విలేజి ఎడ్యుకేషన్ కమిటి' టీచర్లను నియమించి వారు స్కూలులో చేరేమందు DIET ద్వారా 30 రోజుల శిక్షణ ఇవ్వబడుతుంది. దగ్గరో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ పాఠశాలలను పర్యవేక్షిస్తాడు.

**5.3.5.6: ప్రత్యేకమైన లక్ష్య బృందాలకు పథకాలు:** (The Scheme For Special Target Group) అంగ వైకల్యం కలవారు, దేవదాసిల పిల్లలు మొ॥న వారు.

సమాజంలోని వివిధ రాష్ట్రాలకు, కులాలకు చెందిన పిల్లలు, మతాలకు చెందినవారు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలు, ఈ ప్రత్యేక లక్ష్య బృందాలకు చెందుతారు. వీరు ప్రాథమిక విద్యను పూర్తిచేసి ఉండలేకపోవచ్చు. కాబట్టి వారికి ఒక ప్రత్యేకమైన శ్రద్ధ ఈ పథకం రూపంలో ఇవ్వడం జరిగింది.

**దేవదాసి పిల్లల కోసం పథకాలు:** దేవదాసి సాంప్రదాయం ఒక సాంఘిక దురాచారం. సమాజం యొక్క గుడ్డి నమ్మకాలవలన దేవదాసి పిల్లలు ఇంకా సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. కాబట్టి వారి పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. కాబట్టి దేవదాశీల, వరాంగనల పిల్లలకు కొన్ని పథకాలు ప్రవేశపెట్టబడినవి.

- పౌష్టికాహారం
- హాజరు అలవెన్సులు
- బుక్ బాంక్ పథకం
- వసతి గృహాలు కలిగిన స్కూల్సు - స్నేహాలయాలు
- స్త్రీ ప్రభోదన కార్యక్రమం.
- ఉచిత పాస్ యోజన

**అంగవైకల్యం గల పిల్లలకు విద్య:** వీరికొరకు ఇంటి గ్రేటెడ్ విద్య అందించబడుతున్నది. అనియత విద్యద్వారా, దూర విద్య ద్వారా, బహిరంగ విద్యావిధానం, మూవింగ్ (కదిలే పాఠశాలలు) పాఠశాలలు, నివారణ విద్య పార్టు టైం విద్య, వృత్తి విద్యలు మొదలగునవి అందించబడుతున్నాయి.

**లోపాలుగల పిల్లలు** (Disabled Children) **కొరకు విద్య:** ఈ లోపాలు గల పిల్లలకోసం మహారాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రత్యేక పాఠశాలులు ఏర్పాటు చేసింది. 1885లో ముంబాయిలో ఒక చెవిటి మరియు మూగ పాఠశాల ప్రారంభించబడినది. కాని ఈ పిల్లలకు కూడా సాధారణ పిల్లతో పాటు చదువుకున్నట్లయితే వారి ఆత్మవిశ్వాసం మరింతగా పెరుగుతుంది. కాబట్టి వారిని కూడ సాధారణ పాఠశాలలో చేర్చుతున్నారు. దీనినే 'సమ్మిళిత ఉపగమం' (Integrated Approach) అంటారు.

**కృత్యం: 3:** మహారాష్ట్రలో పనిచేస్తున్న ఇపుడు మీరు విభిన్న ప్రాజెక్టుల గురించి చదువుకున్నారు కదా! మీ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రాజెక్టుల గురించి పరిశీలించి, అవి మహారాష్ట్రలోని ప్రాజెక్టులతో పోల్చి పరీక్షించండి. మీరు వాటిలో గమనించిన పోలికలు, బేధాలు ఏవి?

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 5.4 D.P.E.P (జిల్లా ప్రాథమిక విద్యా ప్రాజెక్టు) (District Primary Education Project)

భారతదేశంలో రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో, దేశ, విదేశీ సహాయంతో ప్రవేశపెట్టిన అమలుచేసిన అనేక కార్యక్రమాలలోని వివిధ అనుభవాల ద్వారా ప్రావీణ్యత పొంది (Expertize) ఆ అనుభావల ఆధారంగా రూపొందించబడిన "జిల్లాస్థాయి ప్రాథమిక విద్యా కార్యక్రమం." ఈ D.P.E.P ప్రపంచంలోనే ఒక పెద్ద విద్యా కార్యక్రమం. దీనిని 1994 లో ప్రవేశపెట్టారు. సార్వజనీన ప్రాథమిక విద్యను సాధించటమే దీని లక్ష్యం, ఇందుకై జిల్లాలలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించబడినాయి. అన్ని స్థాయిలలో యాజమాన్య వికేంద్రీకరణ, భాగస్వామ్య ప్రక్రియ, సాధికారికత మరియు సామర్థ్య నిర్మాణం దాని ముఖ్యాంశాలు. ప్రాథమిక విద్యను పునర్థలనం చేయుటయే (పునఃశక్తివంతంగా) (Revitalize) చేసి ప్రాథమికోన్నత లక్ష్యాన్ని సాధించటం కోసం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

DPEP (మొదటి దశ): ప్రపంచ బాంకు సహాఆయంతో కేంద్ర ప్రభుత్వం ప్రప్రథమంగా 5 రాష్ట్రాలలో ప్రారంభించి తరువాత మిగత రాష్ట్రాలకు విస్తరింపచేసింది. ఈ ప్రాజెక్టు ప్రారంభించటానికి ప్రతి రాష్ట్రల 5 జిల్లాలను ఎంపిక చేయాలి. ముఖ్యంగా ఏ ప్రాంతంలో స్త్రీ (బాలికల విద్య) వెనుకబడి ఉన్నదో ఎక్కడైతే ప్రాథమిక విద్య అవసరమో TLCS సమర్థవంతంగా పనిచేస్తున్నాయో అటువంటి ప్రాంతాలు ఈ పథకం అమలుకు చాలా అవసరం.

### 5.4.1: D.P.E.P లక్ష్యాలు

తన లక్ష్యాలను D.E.P.E తన డాక్కుమెంటులో స్పష్టంగా నిర్దేశించింది. ఈ క్రింద ఈయబడినది చాలా ముఖ్యమైన లక్ష్యం. మరియు ప్రతి రాష్ట్రల దానిని తప్పక అమలు చేయాలి.

- నియత అని మత విద్యల ద్వారా 'అందరికి విద్య' అన్న ఆశయాన్ని 6 నుండి 14 సంవత్సరాల పిల్లలందరికి 100% అందించాలి.
- 100 % నమోదు, నిలుపుదల
- ప్రామాణిక విద్య ద్వారా కనీస అభ్యసన స్థాయిని అందించటం
- నిలుపుదలను నియంత్రించి స్కూలు మానివేయువారి సంఖ్యను నిరోధించటం.
- సాధ్యమైనంత గరిష్టంగా వికేంద్రీకరణ, సామాజిక భాగస్వామంల ద్వారా ఉపాధ్యాయుల మరియు సమాజం యొక్క సామర్థ్యాలను నిర్మించడం. (పెంచడం)
- సమాజంలోని ప్రతి యూనిట్ నుండి సమోదు శాతాన్ని స్కూల్సులో పెంచటం.

**5.4.2: DPEP లోని ముఖ్యాంశాలు:** ముఖ్యంగా ఇందులో 4 ముఖ్యాంశాలు ఉన్నాయి. అవి:

**సివిల్ వర్క్స్: (Civil Works) :** ఈ సివిల్ వర్క్స్ కార్యక్రమం కింద 2 రూములు, ఒక వరండా కలిగిన కొత్త స్కూళ్ళ నిర్మాణం, 5 వ తరగతి దాక విస్తరించబడిన పాఠశాలలో అదనపు తరగతి గదులు, టాయిలెట్ నిర్మాణాలు, బోర్‌విల్స్, పాఠశాల మరమ్మత్తు కార్యక్రమం, బృందంగా రెసిడెన్షియల్ పాఠశాల, టీచర్ల వసతి గృహాలు మరియు బాలికల హాస్టల్స్ మొదలగునవి నిర్మించాలి.

కార్యక్రమం: నియ విద్య కార్యక్రమంలోని రాలేని పిల్లల కొరకు అనేక రకాలైన పద్ధతులు (ఉపగమాలు) అమలుపరచాలి. ఈ కార్యక్రమంలో DPEP కార్యకలాపాలు తప్పనిసరి.

**నిర్వహణ:** సమర్థవంతమైన (చక్కని) కార్యక్రమాల అమలుకై DPEP అనేక విభిన్నమైన నిర్వహణా నాయకత్వం వహించటానికి "మేనేజిమెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్" (MIS) ను ఏర్పాటు చేసారు అంతేకాక నిధులను కూడ వేగవంతంగా సరఫరా అయ్యేలా చూస్తారు. ఈ నిర్మాణాలు జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయిలలో ఏర్పాటు చేయబడినాయి. జిల్లా స్థాయి ప్రణాళికలకై ఈ నిర్మాణాలు సహాయం చేస్తాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యే కాలానికి ఇది మొదటి సౌకర్యాలు, సదుపాయలతో కలసిపోవాలి.

**స్కూలు మాపింగ్ మైక్రోప్లానింగ్:** ఈ మైక్రోప్లానింగ్ ప్రాథమిక విద్యలో పిల్లల నమోదుకు, భాగస్వామ్యానికి ఉన్న ఆటంకాలను గుర్తించడానికి సమాజాన్ని కూడ నిమగ్నం చేస్తుంది. ఈ ఆటంకాలను అధికమించడానికి పరిష్కార మార్గాలను కనుగొనడానికి సమాజ సహాయాన్ని తీసుకొంటుంది. మైక్రోప్లానింగ్ యొక్క పాత్రను నిర్దేశించి దాని బాధ్యతలను తెలియచేస్తుంది. గ్రామం విద్యావ్యవస్థలో పిల్లల నమోదు, నిలుపుదల పెరగడానికి మానిటర్స్ తోడ్పతారు.

**5.4.3: DPEP అమలు జరిగే విధానం:** జాతీయ సంస్థల ద్వారా రాష్ట్ర జిల్లా స్థాయిలలో వృత్తిపరమైన సహాయాన్ని అందిస్తూ ఈ వికేంద్రీకరణ ప్రణాళికల ప్రయత్నాలు పనిచేస్తున్నాయి. అనేక మార్గాల ద్వారా (క్రమ పద్ధతుల ద్వారా) DPEP వికేంద్రికరణను అనుసరించడానికి (అనువదించటానికి) గట్టి ప్రయత్నాలు చేసి దీనిని అమలుపరచడాదనికి ప్రయత్నిస్తున్నది.
ఈ కార్యక్రమం వికేంద్రీకరణను అమలు చేయటానికి జిల్లాను ఒక యూనిట్‌గా గుర్తించింది. ఈ ప్రోంగ్రాల వనరుల మాదిరి (నమూనా) ల నిర్ణయాలను రాష్ట్రస్థాయినుండి ప్రాంతీయ స్థాయిలకు మార్చినది.

ఈ కార్యక్రమం ప్రణాళికా ప్రక్రియను చాలా సంప్రదింపులు, భాగస్వామ్యం, పారదర్శకత ఉండేలా ప్రయత్నం చేసింది.

ఈ ప్రొగ్రాం విద్యాకార్యక్రమాలకై వృత్తి పపమైన వనరులను (ప్రొఫెషనల్ రిసోర్సులు) సహాయాన్ని అందించడానికి BRE మరియు CRCS ద్వారా ఏర్పాట్లు చేసింది.

ఈ కార్యక్రమం ప్రతి స్కూలు 2000 రూపాయలు అత్యవసర సహాయం కొరకు గ్రాంటుగాను, ప్రతి టీచరు సంవత్సరానికి 500 రూ.గాను అందిస్తుంది.

జిల్లాస్థాయిలోను, జిల్లాల క్రింది స్థాయిలోను ప్రాంతీయ స్థాయి సామర్థ్యాన్ని కలుగ చేయటానికి కల్పించడానికి ప్రణాళికా ప్రక్రియ ప్రయత్నం చేస్తుంది.

**5.4.4 సంవిధానాలు మరియు కార్యకలాపాలు** (Strategies and Activities)
**అందుబాటు (Access) :** ఆటవిక ప్రాంతాలలో పాఠశాలలను ప్రారంభించటం, మారుమూల ఆటవిక ప్రాంతాలలో మల్టీగ్రేడ్ అభ్యసన కేంద్రాలు మరియు మారుమూల, వెనుక బడిన ప్రాంతాలలో (ఆటవిక, కోస్తా) (Tribal & Coastal) ఆల్టర్‌నేట్ (Alternate) పాఠశాలలు ప్రారంభిస్తుంది.

**ఆటవిక తెగల మరియు కోస్తావిద్య :** (Tribal and Coastal Education) : వాలంటీర్లు మరియు స్థానిక పంచాయితీల సహాయంతో (Enrollment Campaing) నమోదు ప్రచారం, ప్రజలలో విద్య పట్ల చైతన్యం తీసుకొని రావటానికి ఉచిత పాఠ్యగ్రంధాలను ఆటవిక తెగల పిల్లలకు పంపిణి.

**గుణాత్మక అభివృద్ధి:** (Quality Improvement) బోధనాపద్ధతులకు అనుగుణంగా ఉపాధ్యాయ శిక్షణను పునరావృత్తంచేయుట.

BRC శిక్షకుల ద్వారా ఆన్‌లైన్ సపోర్టులను అందించడం ఉపాధ్యాయ బృందాలతో మీటింగ్స్ ఏర్పాటు చేయటం సమర్థవంతులైన SC/ST అభ్యర్థులకు TTC శిక్షణ, ఉపాధ్యాయ సహాయక పరికరాల సరఫరా (Teacher’s Support Material) - హాండ్‌బుక్స్, ఆక్టివిటి కిట్‌లు, మొ.నవి.. ప్రతినెల క్లాసులు, PTA సమావేశాలు, మరియు సహవాస కాంపులు. (Community Mobilization)

**సామాజిక సమీకరణ:** గ్రామీణ విద్యా కమిటిలు, మరియు పంచాయితీ మానిటరింగఇ సెల్ ఏర్పాటు (PMC) PMC లకు శిక్షణ మరియు తల్లితండ్రులకు ఓరియెంటేషన్

**పరిశోధన మరియు మూల్యాంకనము:** ఏక్షన్ రిసెర్చ్ ప్రాంగ్రాం, (Research and Evaluation) BRC మరియు జిల్లాస్థాయిలో అధ్యయనాల నిర్వహణ

**ప్రణాళిక మరియు నిర్వహణ (Planning and Managemet) :** పాఠశాల ఆధారిత ప్రణాళికకై, Orientaion భాగస్వామి ప్రక్రియ ద్వారా సాంవత్సరిక ప్రణాళిక తయారి, బ్లాక్ అడ్వైజరీ కమిటీల సమావేశాలు మరియు జిల్లా ఆచరణ కమిటి.

**లోపాలు గల పిల్లల విద్యను గుర్తించటం. (IEDC) (Identification and Education of Disabled Children)** లోపాలు గల పిల్లలను గుర్తించటం, వారికి సహాయ సహకారాలను అందించటం, ఉపాధ్యాయులకు శిక్షణ, తల్లితండ్రులకు ప్రజాపతినిధులకు ఓరియెంటేషన్.

**బాలికల విద్య: (Girls Education)** ఉచిత పాఠ్య గ్రంధాల పంపిణి, బాలికల విద్య పట్ల చైతన్యం కలిగించటం, ఉపాధ్యాయులను జాగరూకూలను (Sensisation) చేయటం.

**దూరవిద్య: (Distance Education)** టెలికాన్ఫరెన్సులు, దూరవిద్యా అభ్యసన మెటీరియలు ఏర్పాటు.

మీడియా (ప్రసార సాధనాలు) జిల్లా మరియు బ్లాక్ స్థాయిలో న్యూస్ లెటర్స్‌ను ప్రచురించటం, జిల్లా మరియు పంచాయతిస్థాయిలో ఎక్జిబిషన్స్ ఏర్పాటు

**నిర్వహణా సమాచార వ్యవస్థ: (Management Information System)** అన్ని DPEP జిల్లా రాష్ట్ర ప్రాజెక్టు

ఆఫీసులకు కంప్యూటర్స్ సప్లై చేయటం, డైల్ అప్ నెట్‌వర్కింగ్ సరఫరా చేయటం, సిస్టమ్స్ అనలిస్టు కమ్ ప్రొగ్రామర్‌ను నియమింటం, డాటా ఎంట్రీ అపరేటర్ల నియామకం. ప్రతిసంవత్సరం MIS స్కూలు డాటాబేసును అప్‌డేట్ చేయాలి. ప్రతినెల MIS వ్యయపట్టిక (Statement Expendnture) తయారు చేయాలి. దానిని SPO స్టేట్ ప్రాజెక్టు ఆఫీసుకు పంపాలి.

**గ్రామీణ విద్యారిజిస్టరు మరియు గ్రామీణ రిటెన్షన్ (స్కూలు మానివేసిన వారి జాబితా) రిజిస్టరు. Village Education Register and Retention రిజిస్టరు.** గ్రామంలోని కుటుంబాల పిల్లల ప్రతి బాలురు / బాలిక విద్యా పరిస్థితిని తెలియచేసే రిజిస్టరు, రిటెన్షన్ రిజిస్టరు అంటే - నిలుపుదల రేటును స్కూలులోగాని, తరగతిలోగాని లెక్కించటం, మానివేసినవారు ఎందరు? అని తెలుసుకొనే రిజిస్టరు.

### 5.4.5 UEE కార్యక్రమం పైన ప్రభావం: (Impact of the Programme on UEE)

ఈ కార్యక్రబం ఒక సేవాపద్ధతి లో అమలు జరిగింది. ఒక నేషనల్ మేనేజిమెంటు స్ట్రక్చర్ ఏర్పాటు చేయబడినది. దేశవ్యాప్తంగా ఇది NLM మాదిరిగా ఏర్పాటు చేయబడినది. దేశ వ్యాప్తంగా కార్యక్రమ నిర్వహణను పరిశీలిస్తుంది. పరిస్థితులకు తగ్గట్లుగ (అనుగుణంగా) అందరికి విద్య అందుబాటు, మరియు నిలుపుదలలను DPEP అమలు జరిగే జిల్లాలలో విశ్వేషిస్తుంది. ఎంపికైన రాష్ట్రాలలో DPEP అమలు జరిగే జిల్లాల కార్యక్రమాన్ని పోల్చి చూస్తుంది. డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి గ్రహించిన సెంకడరీ సొర్సుల పై ఆధారపడి విశ్లేషణ జరుగుతుంది. అంతేకాదు DPEP క్రింది ప్రారంభించినబడిన EMIS లనుండి కూడా వివరాలను సేకరిస్తుంది.

ఈ పథకం యొక్క అసెస్‌మెంటు తెలుసుకొన్న విషయాలు (Findings) / పరిశీలనలు.

**కవరేజి:**

జిల్లాలు కవర్‌చేసినవి - 219 (248 విభజింపబడిన జిల్లాలతో సహా)

| | | |
|---|---|---|
| మొదటి దశ | I (1994 - Sept 2001) | 42 |
| రెండవ దశ | II (1996 - Dec 2004) | 80 |
| మూడవ దశ | III (1998 - March, 2003) | 27 |
| ఇతర దశలు | | 70 |
| కవర్ చేసిన రాష్ట్రాలు | | 18 |

**పాఠశాలలు**

- ఈ సిస్టమ్‌లో పాఠశాలలు 3,75,000
- కొత్త పాఠశాలలు 10,000

**విద్యార్థులు - ఉపాధ్యాయులు**

- ఈ సిస్టమ్‌లో విద్యార్థులు 513 లక్షలు
- ఉపాధ్యాయుల మొత్తం సంఖ్య 11 లక్షలు

ECE

| | |
|---|---|
| ECE సెంటర్ సెటప్ | 53,124 |
| మొత్తం సంఖ్య | 21 లక్షలు |

**ఆల్టర్‌నేటివ్ స్కూల్స్**

| | |
|---|---|
| AS సెంటర్ సెటప్ | 56,124 |
| మొత్తం పిల్లల సంఖ్య | 21 లక్షలు |

**నమోదు శాతం:**

GER * (EGS & AS నమోదుకు 102% కలుపుకొని)

NER * (EGS & AS నమోదుకు కలుపు 90% కొని)

* **నోట్:** GER మరియు NER అంచనాల ఫార్ములాలు యూనిట్ చివర ఇవ్వబడినవి.

(సోర్స్: DPEP Fact Sheet, DPEP Calling Volume VI, No:11)

## 5.5 సారాంశము

భారతదేశ విద్యా వ్యవస్థ చాల పెద్దది. 2011 జనాభాలో 300 మంది విద్యార్థులు 6.5 మిలియన్ల టీచర్లు కలిగి ప్రపంచంలోనే అతి పెద్ద దేశంగా రూపొందించారు. నమోదు శాతం 100% సుమారు 120 మిలియన్ మంది పిల్లలు అక్షరాస్యత శాతం కూడ పెరిగింది. ఉత్తమ జీవితాలకు విద్య ఒక ప్రవేశ ద్వారం అయింది.

వివిధ రకాలైన ప్రాజెక్టులు UP బేసిక్ ఎడ్యుకేషన్‌లో ప్రాజెక్టు, బీహార్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మొదలైన వాటి ద్వారా సార్వజనీన, ప్రాథమిక విద్యను సాధించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రాథమిక విద్యను గుణాత్మకంగా వృద్ధి చేస్తున్నారు. లోక్‌జంబుష్ బాలికల విద్యను అందిస్తూ శిక్షా కర్మి టీచర్ల గైరుహాజరు దీనిని వారిస్తున్నాయి.

బాలికల అక్షరాస్యత తక్కువగా గల జిల్లాలో DEPE ప్రోగ్రాంను 1990 మధ్య ప్రాంతంలో ప్రారంభించారు. వికేంద్రీకరణ పద్ధతి ద్వారా స్కూలు పిల్లలను తిరిగి బడిలో చేర్చారు. సామాజిక భాగస్వామ్యం కూడ పొందారు. గ్రామీణ స్థాయిలో అట్టడుగు ప్రాంతాలలో కూడా ప్రజా భాగస్వామ్యం ద్వారా అనేక విద్యా కార్యక్రమాలు అమలు చేసారు. వివిధ జిల్లాలలో విలేజ ఎడ్యుకేషన్ కమిటి 100 నూరు శాతం గ్రామాలను కవర్ చేసింది. ఈ అనుకూల మార్పులవల్ల త్వరలో భారతదేశం సార్వజనీన ప్రాధమిక విద్యా లక్ష్యాన్ని సాధిస్తుంది.

## 5.6 పదకోశం / నిర్వచనాలు

| | |
|---|---|
| DPEP | : జిల్లా ప్రాధమిక విద్యా కార్యక్రమం |
| UPBEP | : ఉత్తరప్రదేశ్ బేసిక్ విద్యాప్రాజెక్టు |
| Primary GER | : స్థూల నమోదు నిష్పత్తి (Gross Enrollment Ratio) |

UEE : సార్వజనీన ప్రాథమిక విద్య

NER : నికర నమోదు నిష్పత్తి (Net Enrollment Ratio)

BEP : బీహార్ విద్యా ప్రాజెక్టు

## 5.7 సంప్రదించవలసిన పుస్తకాలు

1. *Lok Jumbish*: the sixth report Reviewshttp://booksVolume 1/1970-Volume 41/2011

## 5.8 భాగాంత అభ్యసనాలు

1. సరి అయిన సమాధానముతో ఈ క్రింది ఖాళీలను పూరించండి.

ఎ. ప్రాథమిక విద్యకు గట్టి ఊపు (Major push) ఈప్లాన్‌లో లభించింది ............................ (10/11) సర్వశిక్షా అభియాన్ ప్లాన్ ద్వారా.

బి. 2009-10 నాటికి ఎక్కువ స్కూల్సు (పాఠశాలలు) ఈ రాష్ట్రంలో ఉన్నాయి. (మధ్యప్రదేశ్ / ఉత్తరప్రదేశ్)

సి. 'అందరికి విద్య'లో ప్రజా ఉద్యమం అనగా ................................. (లోక్‌జంబుష్ / మహిళా సమాఖ్య)

డి. DEPE లో తిరిగి చదివే వారి సంఖ్య (Repeaters) 50% తగ్గిన కేస్ ఈ రాష్ట్రంలో సంభవించింది. (మధ్యప్రదేశ్ / అస్సాం)

ఇ. ............................ వారి సహకారంతో (సహాయంతో) 'శిక్షా కర్మి' ప్రాజెక్టు రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రారంభించబడినది.

ఎఫ్. సమాజంలో వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేకంగా దీనిని ఏర్పాటు చేసారు (UPBEP / BEP) ................

జవాబులు :

ఎ. 10వ ప్రణాళిక, (బి) ఉత్తర ప్రదేశ్, (సి) లోక్‌జంబుష్, (డి) అస్సాం (ఇ) SIDA (ఎఫ్) BEP

2. ఈ క్రింది పరిస్థితులలో అమలుపరచబడిన సరిఅయిన స్కీములను రాయండి.

స్కీములు స్టేట్‌మెంట్స్

ఎ. అన్ని DEPE జిల్లా మరియు స్టేట్ ప్రాజెక్టు ఆఫీసులకు కంప్యూటర్లను మరియు డైల్ ఆఫ్ నెట్‌వర్కింగ్‌లను సప్లైచేసారు.

బి. ఈ స్కీము బాల కార్మిక వ్యవస్థా సాంద్రదాయాన్ని రూపుమాపి వారిని సాధారణ విద్యా ప్రవాహంలో (Main stream) చేర్చింది.

సి. శిక్షా కర్మీ ద్వారా ప్రాథమిక విద్యా పాఠశాలలు ఎపుడు నడుపబడతాయి.

డి. గ్రామీణ లైబ్రరీ (గ్రంథాలయాలు) అనభావన విస్తరించింది.

ఇ. బారన్‌లోని కిషన్‌గంజ్ బ్లాక్ యొక్క ఖండేలా బృందం యొక్క ఆటవిక జాతుల పిల్లలకై ఏర్పాటు చేయబడిన కార్యక్రమం.

జవాబులు:

ఎ) మేనేజ్‌మెంట్ సమాచార సిస్టమ్ (MIS), బి) ఇండస్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు, సి) డే కేంద్రాలు, డి) పోస్టరు వర్క్ షాపులు ఇ) ముక్తాంగన్

3. ఈ క్రింది వాటిని జతపరచండి.

| A | B |
|---|---|
| (i) బీహార్ విద్యా ప్రాజెక్టు | (a) బాలికల విద్య |
| (ii) లోక్ జంబుష్ | (b) ఉపాధ్యాయుల గైర్ హాజరీ |
| (iii)శిక్షా కర్మా | (c) సమ్మిళిత విద్య |
| | (d) ప్రాధమిక విద్యను గుణాత్మకంగా చేయటం |

జవాబులు : (i) బీహారు విద్యా కార్యక్రమం - ప్రాధమిక విద్యను బలోపేతం చేయటం
(ii) లోక్ సంబుష్ - బాలికల విద్య
(iii) శిక్షా కర్మీ - ఉపాధ్యాయుల గైర్ హాజరీ

4. ఖాళీలను పూరించండి.

(ఎ) సార్వజనీన ప్రాధమిక విద్య అనగా : పిల్లల ప్రత్యేక అవసరాలను బట్టి, స్థలాన్ని బట్టి ఎక్కడైనా విద్యను ..............................

(బి) ప్రాధమిక స్థాయిలో భారత ప్రభుత్వం పాఠశాలలను ................................ నడచివెళ్ళగలిగేటంత దూరంలో సులభంగా అందిస్తున్నది.

(సి) ................................ విలువ నూటికి (100%) పైగా అనగా : ప్రైమరీ ప్రాధమిక పాఠశాలల వయసు లేదా అంతకు పైబడిన వారు ప్రాధమిక పాఠశాలలో చేరటం.

(డి) బాలికల విద్యను ప్రోత్సహించటం కోసం మహారాష్ట్రలో ప్రభుత్వం నాసిక్‌లోని ................................ వద్ద ఆర్మీ స్కూలును ప్రారంభించింది.

(ఇ) భారతదేశంలో DEPE ................................ ప్రాతిపదికన అమలు జరిగింది.

(ఎఫ్) భారతదేశంలోని అన్ని జిల్లాలలో SC జనాభా యొక్క సామాజిక సమతా సూచిక (Index of Social Equity) ............................ కంటే ఎక్కువగా ఉంది.

(1) అందుబాటు, (2) ఒక కిలోమీటరు, (3) GER, (4) భోర్, (5) మిషన్ మోడ్, (6) 90

5. ఒక వాక్యములో సమాధానమును ఇమ్ము.

ఎ) సెకండ్ సెమిస్టర్ స్కూల్సు అని వేటిని పిలుస్తారు?

బి) బాలకార్మిక ప్రాజెక్టు జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు అని కూడా పిలుస్తారు? ఎందుకు?

సి) సార్వజనీన ప్రాధమిక విద్యను నిర్వచించండి.

డి) మహారాష్ట్రలో 'కురన్‌శాల'ను ఎవరు అమలుచేసారు?

ఇ) 'శిక్ష కర్మి' అంటే ఏమిటి?

ఎఫ్) DPEP యొక్క సిట్యువేషనల్ అనాలసిస్‌కు డాటా ఎక్కడ నుండి లభ్యం అవుతుంది?

6. క్లుప్తంగా సమాధానాలు రాయండి.

ఎ) UEE అంటే ఏమిటి? UEE లోని వివిధ కోణాలను దశలు రాయండి.

బి) లోక్‌జంబుష్‌లోని ముఖ్యమైన పనితీరును స్కూలు మాపింగ్‌లు మరియు మైక్రోప్లానింగ్ ప్రాతినిధ్యం వహిస్తాయి,
వివరించండి.

సి) ఆర్థికంగా వెనుకబడి ఉన్న పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలను ఇస్తున్నది?

డి) స్థూల నమోదు నిష్పత్తి (Gross Enrollment Ratio) అనగా నేమి? ఉదాహరణ పూర్వకంగా వివరించండి.

ఇ) బేసిక్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు క్రింద ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అవలంబించే సంవిధానాలు మరియు కార్యకలాపాలు ఏవి?

ఎఫ్) బాలికల విద్యకై వివిధాలైన ప్రణాళికలను గూర్చి చెప్పండి.

జి) రాజస్థాన్‌లోని శిక్షాకర్మీ ప్రాజెక్టులోని వివిధ కార్యకలాపాలలో శిక్షా కర్మీ పాత్ర ఏమిటి?

హెచ్) పాఠశాల మానివేసిన పిల్లల కొరకు అమలు జరుగుతున్న వివిధ ప్రణాళిక ఏవి?

ఐ) DPEP యొక్క లక్ష్యాలు, ముఖ్యాంశాలు మరియు వివిధ సంవిధానాలు గూర్చి వివరించండి.

జె) UEE పై DPEP ప్రభావం ఏమిటి?

# భాగం-6: సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం కొరకు సంవిధానం - II : సర్వశిక్షాభియాన్

**నిర్మాణం**

6.0 పరిచయం

6.1 అభ్యసన లక్ష్యాలు

6.2 సర్వశిక్షాభియాన్ (SSA) కార్యక్రమము మరియు ముఖ్య లక్షణాలు (Essential features)

6.3 సర్వశిక్షాభియాన్ యొక్క ఉద్దేశ్యాలు మరియు లక్ష్యాలు

6.4 సర్వశిక్షాభియాన్ యొక్క విశాల సంవిధానాలు

6.5 సర్వశిక్షాభియాన్ యొక్క ఆర్థిక సూత్రాలు

6.6 పాఠశాల అభివృద్ధి మరియు దానికి సంబంధించిన సౌకర్యాలు

6.7 మధ్యాహ్న భోజన పథకం - సర్వశిక్షాభియాన్‌కు దీని తోడ్పాటు

6.8 R.T.E. - 2009 మరియు సర్వశిక్షాభియాన్‌ల క్రమబద్ధీకరణ (కూర్పు)

6.9 సారాంశము

6.10 సంప్రదించవలసిన గ్రంథాలు

6.11 భాగాంత అభ్యసనాలు

## 6.0 పరిచయము

మన దేశములో వివిధ రాష్ట్రాలు వివిధ రకాలైన సార్వజనీన విద్యా ప్రాజెక్టులు ప్రాథమిక విద్య అభివృద్ధికి అమలుపరచబడినాయి. మీరు జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (DPEP) సార్వజనీన ప్రాథమిక విద్యపై చూపిన ప్రభావాన్ని కూడ మీరు అధ్యయనం చేసారు. ఈ యూనిట్‌లో మీరు సర్వశిక్షాభియాన్ యొక్క ముఖ్య లక్షణాలు, నిర్వహణ, పర్యవేక్షణ మొదలగు వాటిని అధ్యయనం చేస్తారు. మనదేశంలో ఈ సర్వశిక్షాభియాన్ సదర్వజనీనయ విద్యను సాధించటంలో ఒక పెద్ద ప్రచార సాధనం (campaign) అయింది 6 నుండి 14 సంవత్సరాల వయసు గల పిల్లలకు ప్రాథమిక విద్యను అందించడానికి రూపొందించబడినది. మనదేశంలో ప్రాథమిక విద్య పొందే వారి సంఖ్య పెరిగినప్పటికి స్కూలులో చేరని పిల్లల సంఖ్య కూడా చాలా అధికంగా ఉంది. చాలా రాష్ట్రాలలో అనేక మంది పిల్లలు ఈ పథకం నుండి లాభం పొందలేకపోతున్నారు. సర్వశిక్షాభియాన్‌ను గురించి చర్చించుకొనేటపుడు మనం దానికి RTE ఆక్ట్ 2009 ను కూడా అనుసంధానించాలి. RTE విద్యను ప్రాథమిక హక్కుగా ప్రసాదించింది.

## 6.1 అభ్యసన లక్ష్యాలు

ఈ యూనిట్ చదువుకున్న తరువాత మీరు ఈ క్రింది అంశాలు సాధించగలిగి ఉండాలి.

- సర్వశిక్షాభియాన్ యొక్క నేపథ్యాన్ని, లక్షణాలను వివరించగలిగి ఉండాలి.
- SSA ఉద్దేశ్యాలు, లక్ష్యాలు వివరింపగలిగి ఉండాలి.

- SSA కార్యక్రమాల విశాల సంవిధానాలను గుర్తించి వాటిని వివరింపగలిగి ఉండాలి.
- SSA ఆర్థిక సూత్రాలను వివరింపగలిగి ఉండాలి.
- SSA లక్ష్యాలను సాధించటంలో మధ్యాహ్న భోజన పథకం యొక్క సేవలను చర్చించగలిగి ఉండాలి.
- RTE-2009 యొక్క ప్రాముఖ్యతను SSAతో అనుసంధానించి చర్చించాలి.
- నిరక్షరాశ్యతను రూపుమాపటంలో SSA పాత్రను చరించగలిగి ఉండాలి.

## 6.2 సర్వశిక్షా అభియాన్ కార్యక్రమం, ముఖ్యమైన లక్షణాలు

6 నుండి 14 సంవత్సరాల వయసులో గల పిల్లలందరికి సార్వజనీన ప్రాథమిక విద్యను అందుబాటులోకి తీసుకొని రావటమే సర్వశిక్షాభియాన్ ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం అని మీకందరికీ తెలుసు. పిల్లల నమోదు శాతాన్ని, నిలుపుదలను, గుణాత్మక విద్యను అందించి పిల్లలు తగిన అభ్యసనాభివృద్ధిని సాధించాలని ఈ స్కీము యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ స్కీము బాలబాలికల మధ్య విద్యాపరమైన అంతరానికి, ఒక వారధిలా పనిచేసి ఆ అగాధాలను తగ్గించటం ఇంకొక ఉద్దేశ్యంగా పెట్టుకొన్నది. 1998లో నిర్వహించబడిన రాష్ట్ర మంత్రుల సమావేశంలోని సూచనలు (రికమెండేషన్స్) అనుసరించి 2001 SSA ను ప్రారంభించారు. రాజ్యాంగంలోని 86వ సవరణ 2002లో ప్రాథమిక విద్యను ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించింది. 2009 ఆగష్టు నాటికి గాని ఉచిత నిర్బంద ప్రాథమిక విద్యా చట్టం ఆచరణలోకి రాలేదు.

**SSA ముఖ్య లక్షణాలు:** సార్వజనీన ప్రాథమిక విద్య లక్ష్యాలను సాధించటంలో SSA ఈ కింది లక్షణాలను కలిగి ఒక ముఖ్యమైన గుర్తింపు పొందిన కార్యక్రమం అయింది.

- సార్వజనీన ప్రాథమిక విద్య ఉద్దేశ్యాలు, లక్ష్యాలు సాధించుటకు ఒక స్పష్టమైన సమయం చట్టం నిర్ణయించబడిన ఒక కార్యక్రమం.
- దేశవ్యాప్తంగా కోరుతున్న గుణాత్మకమైన బేసిక్ విద్యకు ఈ SSA ఒక చక్కని జవాబు
- బేసిక్ (ప్రాథమిక) విద్య ద్వారా సాంఘిక న్యాయాన్ని పెంపొందించటానికి ఒక చక్కని అవకాశం.
- బాలబాలికల విద్యలో స్థానిక స్థాయి ప్రజలు, స్కూలు మేనేజ్‌మెంటు కమిటీలు, గ్రామీణ విద్యా కమిటీలు, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అసోసియేషన్స్ - అన్ని స్థాయిలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయు ప్రయత్నము.
- దేశ వ్యాప్తంగా ప్రాథమిక విద్య అమలుకై వెలువరించే రాజకీయ సంకల్పం.
- ప్రాథమిక విద్య నిర్వహణలో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కౌన్సిల్లు, అట్టడుగు స్థాయి నిర్మాణాలు (structures) నిమగ్నం చేసే ప్రయత్నం.
- కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల యొక్క భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తుంది.

- రాష్ట్రం తనకుతాను తమ ప్రాథమిక విద్యాభివృద్ధిని చేసుకొనే ప్రయత్నం.
- ఇది పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యాన్ని (PPP) కూడా తన అమలు సంవిధానంలో ఉపయోగించుకొనే ఒక ప్రయత్నం.
- అన్నిటి కంటే ముఖ్యంగా సామాజికపరమైన గుణాత్మక విద్యను మిషన్‌మోడ్‌లో అందించడానికి, మానవ సామర్థ్యాలను వృద్ధిచేయటానికి ప్రయత్నం చేసే ఒక అవకాశం.

## 6.3 SSA ఉద్దేశ్యాలు

2010 నాటి కంతా ఉపయోగకరమైన తగిన ప్రాథమిక విద్యను 6 నుండి 14 సం॥ లోపే బాలికలందరికి అందించటమే SSA ఉద్దేశ్యం. అంతేకాక పాఠశాల నిర్వహణలో చురుకైన సామాజిక భాగస్వామ్యాన్ని కలుగ చేసి సాంఘిక, ప్రాంతీయ, బాలబాలికల విద్యలలో గల అంతరాలను పూరించటమే దీని ఇంకొక ఉద్దేశ్యం. విద్యాభివృద్ధిలో సమాజం యొక్క సంఘీభావాన్ని అందచేసి సమాజానికి అతీతమైన విద్యకాక ఉపయోగకరమైన, సమాజాభివృద్ధికి తగిన విద్యను అందించటం మరియొక ఆశయం. మానసికంగా ఆధ్యాత్మికంగా పిల్లలు తమ మానవ శక్తులను సంపూర్ణంగా ఉపయోగించుకోవటానికి తమ సహజ వాతావరణాన్ని ఉపయోగించుకోవటానికి అవసరమైన అభ్యసనాన్ని అందించటం ఇంకొక ముఖ్యమైన ఆశయం. పిల్లల జ్ఞానాన్వేషణ కేవలం వారి స్వార్థ ప్రయోజనాలకేకాక ఇతరుల సంక్షేమానికి ఉపయోగించటం ద్వారా విలువల ప్రాతిపదికన అభ్యసనానికి అవకాశాన్ని ఇస్తుంది. సర్వశిక్షాభియాన్ శిశుసంరక్షణ, విద్యల ప్రాముఖ్యతను గుర్తించింది. ఆ అంశం 0-14 వరకు కొనసాగాలని చూస్తున్నది. ICDS లో లేదా స్పెషల్ ప్రీ స్కూలు సెంటర్‌లు, నాన్ ICDS వాటి ద్వారా పూర్వ శిశు విద్యాభ్యసనాన్ని అందిస్తున్నది. ఇవి మహిళా - శిశు అభివృద్ధి డిపార్టుమెంటుకు అనుబంధంగా పనిచేస్తాయి.

**SSA లక్ష్యాలు :**

- పిల్లలందరికి ఎడ్యుకేషన్ గ్యారంటీ స్కీము, ఆల్టర్‌నేటు స్కూలు, బాక్-టు-స్కూలు కాంప్‌ల ద్వారా విద్యను అందిస్తున్నది. (ఇది 2003లో రివైజ్ చేయబడినది).
- పిల్లలందరు 2007 నాటికి 5 సంవత్సరాల వయస్సు గల వారు ప్రీ - స్కూలు పూర్తి చేయాలని నిశ్చయించింది.
- 6 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ 2010 నాటికి ప్రాథమిక విద్య పూర్తి చేయాలి.
- సంతృప్తికరమైన గుణాత్మకతను అందించే ప్రాథమిక విద్యను అందించి 'జీవితం కొరకు విద్య' (Education for life) పై దృష్టి పెట్టింది.
- ప్రాథమిక స్థాయిలో అని సామాజిక, బాలబాలికల విద్యా అంతరాన్ని 2007 నాటికి పూరించాలని నిశ్చయించింది.

- 2010 నాటికి సార్వజనీన నిలుపుదలను సాధించాలని నిశ్చయించింది.
- మొత్తం ఫ్రేమ్ వర్క్ (చట్రం)లో సందర్భానుసారం స్పష్టమైన మార్గదర్శకాలను ప్రతి రాష్ట్రంలో రూపిందించాలి.
- రాష్ట్రాలలోని జిల్లాలు మరియు UT లలో 'ప్రాంతీయ స్పష్టత' (Local specificity) లను ప్రతిబింబించేలా ప్రోత్సహించాలి.
- ప్రాంతీయ అవసరాలపై ఆధారపడిన ప్రణాళిక విశాలమైన జాతీయ విధానాల సూత్రాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి.
- విశాల జాతీయ సూత్రాలకు అనుగుణంగా ప్రణాళికను వాస్తవాలకు అనుగుణంగా మార్పు చేసుకోవాలి.

ఈ లక్ష్యాలు దేశం మొత్తానికి నిర్దేశించబడినాయి. వీటిని ఆయా జిల్లాలు, రాష్ట్రాలు సార్వజనత సాధించటానికి వారి వారి అవసరాలకు అనుగుణంగా తమ సమయానికి అనుగుణంగా చట్రంలో రూపొందించుకోవాలి. 2010 వాటిని సాధించటానికి గరిష్ట సమయం. సాధ్యమైనంతగా అనేక మార్గాల ద్వారా స్కూలు మానివేసిన పిల్లలను ముఖ్య విద్యా ప్రవాహంలోకి (మామూలు నియత పాఠశాలలు) చేర్చడమే ముఖ్యమైన అంశంగా దృష్టి పెట్టింది. 6 - 14 సంవత్సరాల పిల్లలకు 8 సంవత్సరాల పాఠశాల విద్యను అందించటం దీని ధ్యేయం. అతి ముఖ్యంగా జండర్, సాంఘిక అంతరాలను తగ్గించి వాటి మధ్య దూరాలను తగ్గించటం, సంపూర్ణ నిలుపుదలను సాధించటం కోసం విశ్వ ప్రయత్నం చేస్తుంది. ఫ్రేమ్ వర్క్‌కు లోబడి విద్యా వ్యవస్థను వాస్తవంకు దగ్గరగా తీసుకొని రావాలి. అపుడే పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాఠశాల వ్యవస్థ ఉపయోగకరమైనది అని భావిస్తారు. వారి స్వభావానికి, సాంఘిక వాతావరణానికి సహజసిద్ధంగా ఉన్నదని దానిని స్వీకరిస్తారు.

**సర్వశిక్షా అభియాన్ ఒక ఫ్రేమ్ వర్క్ మరియు ఒక కార్యక్రమం:**

సర్వశిక్షా అభియాన్ (SSA) 2 అంశాలు కలిగి ఉన్నది.

1) ప్రాథమిక విద్యా స్కీము అమలు జరగటానికి అనుగుణమైన ఫ్రేమ్ వర్క్‌ను SSA అందిస్తుంది.

2) సార్వజనీన ప్రాథమిక విద్యను సాధించటానికి అవసరమైన బడ్జెటును అందించి అనేక విశాల రంగాలను బలోపేతం చేస్తుంది. కేంద్ర, రాష్ట్రాల నుండి ప్రాథమిక విద్యకై పెట్టుబడులు SSA ఫ్రేమ్ వర్క్‌లో భాగాలు. కొద్ది సంవత్సరాలలో ఇవి కలసిపోతాయి. UEE కి అదనంగా నిధులను SSA ప్రోగ్రాం అందిస్తుంది.

## 6.4 కార్యక్రమంలోని విశాలమైన సంవిధానాలు

- **సంస్థాపరమైన సంస్కరణలు** - ప్రాథమిక విద్యను అందించడానికి కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొన్న సంస్కరణలు ప్రాథమిక విద్యను అభివృద్ధి చేస్తాయి. రాష్ట్రాలు

Notes

ప్రస్తుతం అమలు జరుగుతున్న వారి విద్యా విధానంలోని లక్ష్యాలను అంచనా వేస్తాయి. ఇందులో ముఖ్యమైన విద్యా పరిపాలన, పాఠశాలలో సాధన స్థాయిలు, ఆర్థిక అంశాలు, వికేంద్రీకరణ మరియు సామాజిక యాజమాన్యం, రాష్ట్ర విద్యా సమీక్ష చట్టం, టీచర్ల నియామకాలు, మానిటరింగ్ మరియు మూల్యాంకనం, బాలికల SC/ST మరియు విద్యా ప్రయోజనాలు పొందలేని వారు మరియు ECCE ల విద్యా స్థాయి అంచనాలు. ప్రాథమిక విద్యను అందించడానికి అభివృద్ధికి రాష్ట్రాలు అనేక విధాలైన మార్పులు చేస్తున్నాయి.

- స్థిరంగా (స్థిరమైన) నిధుల కేటాయింపు: (Sustainable development) ప్రాథమిక విద్యకు నిరాటంకంగా నిధులను అందించటమే సర్వశిక్షాభియాన్ యొక్క ముఖ్య అంశం. ఇది కేంద్ర - రాష్ట్రాల నడుమ దీర్ఘకాలిక ఆర్థిక భాగస్వామ్యం అని పిలువబడుతుంది.

- సామాజిక యాజమాన్యం : ఈ కార్యక్రమం ప్రభావవంతమైన వికేంద్రీకరణ ద్వారా సామాజిక యాజమాన్యాన్ని పాఠశాల విషయాల్లో జోక్యం చేసుకొమ్మని ఆహ్వానిస్తుంది (పిలుస్తుంది). మహిళా బృందాలు, VEC సభ్యులు మరియు పంచాయత్ రాజ్ సంస్థలు సహాయంతో వృద్ధి చెందుతుంది (కూడి ఉంటుంది).

- సంస్థాపరమైన సామర్థ్య నిర్మాణం : SSA జాతీయ, రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి సంస్థలైన NIEPA / NCERT / NCTE / SCERT / SIEMAT / DIET - వంటి సంస్థల సామర్థ్య నిర్మాణాన్ని పెంపొందించటంలో ముఖ్య పాత్ర వహిస్తుంది.

- గుణాత్మకత అభివృద్ధికి స్థిరంగా (నిరాటంకంగా) రిసోర్స్‌పర్సన్స్ మరియు సంస్థల సహాయ వ్యవస్థ ఎంతో అవసరం

- ముఖ్య విభాగాల విద్యా యాజమాన్య అభివృద్ధి : సంస్థాపరమైన అభివృద్ధి, కొత్త విధానాలు (ఉపగమాలు) అంతర్లీనం చేయటం మరియు పెట్టుబడికి తగినట్లుగా (cost effective) మరియు ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా ముఖ్య విభాగాలలోని విద్యా యాజమాన్యాలను అభివృద్ధి చేయాలని చెపుతుంది.

- పూర్తి పారదర్శకతతో సామాజిక నాయకత్వం : ఈ కార్యక్రమంలో సమాజం నాయకత్వం వహించే విధానం ఉంది. విద్యా యాజమాన్య సమాచార వ్యవస్థ (EMIS) స్కూలు స్థాయి దత్తాంశాన్ని (Data) కమ్యూనిటి - బేస్‌డ్ సమాచారంతో సరిపోల్చుతుంది. ఇది మైక్రోప్లానింగ్, సర్వేల ద్వారా లభ్యం అవుతుంది. దీనికితోడు ప్రతి స్కూలు సమాజంతో తమ సమాచారాన్ని నిధులతో సహా పంచుకోవాలన్న అంశాన్ని ప్రోత్సహిస్తారు.

Notes

- **యూనిట్ ప్రణాళికలుగా నివాస స్థలాలు :** నివాస స్థలాన్ని ఒక యూనిట్‌గా ప్లాన్ తయారుచేసి SSA సామాజిక ఆధారిత ఉపగమాన్ని అనుసరిస్తుంది (పనిచేస్తుంది). ఈ నివాస స్థలాల ప్లానింగ్ జిల్లా ప్లానింగ్ తోడ్పడతాయి.

- **సమాజానికి జవాబుదారితనం :** SSA ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు PRTs (ప్రజా ప్రతినిధులు) మధ్య సహకారం ప్రోత్సహిస్తుంది. తద్వారా సమాజానికి జవాబుదారితనం వహించి పారదర్శకంగా పనిచేస్తుంది.

- **బాలికల విద్యకై ప్రాముఖ్యత :** సర్వశిక్షా అభియాన్ బాలికల విద్య ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్ జాతులు మరియు మైనారిటి వర్గాల బాలికలకు విద్యనందించడం ఒక ముఖ్యమైన విషయంగా తీసుకొన్నది.

- **ప్రత్యేక బృందాలు (Special groups) పై దృష్టి:** విద్యా ప్రక్రియలో SC/ST మైనారిటీలు, పట్టణాలలో సౌకర్యాలు కోల్పోయిన పిల్లలు, విద్యా సౌకర్యాల వలన ప్రయోజనం పొందలేని బృందాలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మొదలైన వారందరిని ఈ సర్వశిక్షా అభియాన్ పరిధిలోకి తీసుకు వస్తారు.

- **గుణాత్మక (నాణ్యత)పై నమ్మకం :** పాఠ్య ప్రణాళికను అభివృద్ధి పరచడం ద్వారా, శిశు కేంద్రీకృత కార్యకలాపాల ద్వారా ప్రతిభావంతమైన బోధనా పద్ధతుల ద్వారా (సంవిధానాల ద్వారా) ప్రాథమిక విద్యా ప్రమాణాలు నాణ్యతను పెంచి తద్వారా పిల్లలకు ఉపయోగపడే విద్యను అందించి. విద్యపై నమ్మకం కలుగచేయటమే SSA యొక్క ముఖ్య లక్ష్యం.

- **బోధకుల యొక్క పాత్ర :** SSA టీచర్ల యొక్క కీలకమైన మరియు ముఖ్య పాత్రను గుర్తించి వారి అభివృద్ధి అవసరాల పట్ల దృష్టి సారించాలని నొక్కి వక్కాణించింది. బ్లాక్ రిసోర్స్ కేంద్రాలు / బృంద వనరుల కేంద్రాలు, ప్రతిభావంతులైన వారిని నియమించటం, ఉపాధ్యాయుల అభివృద్ధికై కరిక్యులమ్‌కు సంబంధించిన మెటీరియల్ భాగస్వామ్యాన్ని ఇవ్వటం, టీచర్లకు బయటి స్థితిగతులు తెలుసుకోవటానికి పర్యటనలు మొదలైనవి అన్ని ఉపాధ్యాయుల మానవ వనరుల అభివృద్ధి చేస్తుంది.

- **జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాల ప్రణాళికలు :** SSA ఫ్రేమ్ వర్క్‌ను అనుసరించి ప్రతి జిల్లాలో జిల్లా ప్రాథమిక విద్యా రంగానికి కావలసిన అన్ని రకాల నిధులు సమకూరుస్తుంది.

**SSA లో పబ్లిక్ - ప్రయివేటు రంగాల భాగస్వామ్యం :**

SSA ముఖ్యంగా ప్రాథమిక నందించే ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్న విషయం ముఖ్యంగా గుర్తించింది. అయితే ప్రాథమిక విద్యను అందించే అనేక ప్రయివేటు స్కూల్సు కూడా ఉన్నాయి. దేశంలో చాలా భాగాలలో బీదరికంతో

బాధపడే కుటుంబాలు తమ పిల్లలను ప్రయివేటు స్కూలులో చదివించలేరు. అయితే బీద ప్రజలకు అనుకూలంగా అనేక ప్రయివేటు పాఠశాలలు తమ ఫీజులను తగిన విధంగా సవరిస్తున్నాయి. అయితే ఈ పాఠశాలలు చాలా వాటిలో హీనమైన మౌలిక సదుపాయాలు, అతి స్వల్ప జీతాలు పొందే ఉపాధ్యాయులు కలిగి ఉన్నాయి. పిల్లలకు ప్రాథమిక విద్యను అందించే ప్రయత్నంలో - 'సమత' మరియు అందరికి 'అందుబాటులో విద్య' లక్ష్యంతో చక్కని సదుపాయాలు కలిగిన అన్ ఎయిడెడ్ ప్రయివేటు స్కూల్సును కూడా ప్రోత్సహించి పబ్లిక్ - ప్రయివేటు భాగస్వామ్యాన్ని కల్పించింది. గవర్నమెంటు, స్థానిక సంస్థల మరియు గవర్నమెంటు ఎయిడెడ్ స్కూల్సు సర్వశిక్షా అభియాన్ క్రిందకు వస్తాయి. వీటిలో మధ్యాహ్న భోజన పథకం DPEP ద్వారా అమలు జరుగుతున్నది. ప్రయివేటు రంగంలో కూడా ప్రభుత్వ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో, స్థానిక సంస్థల స్కూల్సుగాని, ప్రయివేటు ఎయిడెడ్ స్కూల్సుకాని, ప్రభుత్వ భాగస్వామ్యాన్ని పెంచుతున్నారు. ఇవి బోర్డు పారామీటర్‌కు, రాష్ట్ర విధానాలకు అనుగుణంగా ఉన్నాయి (ఉండే విధంగా చూస్తున్నారు). రాష్ట్ర విధానాలపై ఆధారపడి, డైట్స్ మరియు ఇతర గవర్నమెంటు టీచర్ - శిక్షణా సంస్థలు ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలకు వనరుల సహాయం చేస్తున్నాయి. అదనపు ఖర్చులు వ్యవస్థ భరించాలి.

## 6.5 సర్వశిక్షా అభియాన్ క్రింద ఆర్థిక నిధుల సూత్రాలు: (నిధుల స్వభావాలు)

- 10వ పంచవర్ష ప్రణాళిక ననుసరించి నిధుల నిష్పత్తి 85:15 గాను, 75:25 షేరింగ్ అరేంజిమెంటుగాను, మరియు 50:50 నిధుల విభజన కేంద్ర రాష్ట్రాల మధ్య పంచబడినాయి. ఈ పంపకాలు కమిట్‌మెంట్స్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి లిఖితపూర్వకంగా తీసుకోబడతాయి.

- 1999-2000లో చెప్పబడినట్లు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పెట్టుబడిని నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఈ SSA కొరకు ఈ పెట్టుబడిని మించాలి.

- భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు / యూనియన్ టెర్రిటరీస్‌లకు మాత్రమే నిధులు విడుదల చేస్తుంది. మొదటి విడత నిధుల పంపిణీ తప్ప మిగిలిన రాష్ట్ర వాటా మిగత వాయిదాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద స్టేట్ ఇంప్లిమెంటేషన్ సొసైటీకి పంపిణీ చేస్తుంది.

- SSA పథకం కింద నియమించబడిన టీచర్ల జీతాలు కేంద్ర రాష్ట్రాలు పంచుకోవాలి. 9వ ప్రణాళికలో దాని నిష్పత్తి 85:15, 10వ ప్రణాళికలో 75:25 తరువాత 50:50గా ఉంది.

- ప్రాథమిక విద్య డిపార్టుమెంటు (బాలభవన్ మరియు NCTE తప్ప) చేపట్టిన స్కీములు 9వ ప్రణాళిక తరువాత కవర్‌చేయబడినాయి. జాతీయ ప్రాథమిక విద్యాభివృద్ధి సహాయానికై చేపట్టిన జాతీయ పౌష్టికాహార కార్యక్రమం మధ్యాహ్నం భోజన పథకం ఆహార ధాన్యాల

సప్లై, రవాణా ఖర్చులు కేంద్రం భరిస్తుంది. వండిన ఆహారపు ఖర్చును రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి.

- PMGY, JGSY, PMRY సునిశ్చిత్ రోజ్‌గార్ యోజన మొదలగు వాటి నిధులు జిల్లా విద్యా ప్రణాళిక స్పష్టంగా చూపింది. NGO రంగం ద్వారా MPs / MLAs రాష్ట్ర ప్రణాళిక విదేశీ నిధులు మొ॥ సమకూరుతాయి.

- VEGs / స్కూలు మేనేజిమెంటు కమిటీల / గ్రామ పంచాయితి లేదా ఇంకేదైనా గ్రామం / స్కూలు స్థాయి అరేంజిమెంట్స్ స్కూలు స్థాయిని పెంచడానికి, నిర్వహణకు, స్కూలు మరమ్మత్తులకు మరియు బోధనాభ్యసన పరికరాలకై మరియు స్థానిక నిర్వహణలకై ఖర్చుచేయబడాలి.

- రాష్ట్ర ప్రభుత్వం ఇతర ప్రోత్సాహకాలు అయిన స్కాలర్‌షిప్పులు, యూనిఫామ్స్‌లకు ఖర్చును భరించాలి. లేదా నిధులు సమకూర్చాలి. SSA కార్యక్రమం కింద వాటికి నిధులు అందించబడవు.

## 6.6 పాఠశాలాభివృద్ధి మరియు ఇతర సంబంధిత సౌకర్యాలు

ప్రాథమిక విద్య రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని మీకందరికి తెలుసు. కేంద్ర ప్రభుత్వంచే పంపిణీ చేయబడుతున్న నిధులన్నిటికి తోడు రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక సదుపాయాలకై, ఉపాధ్యాయుల నియామకం మరియు శిక్షణ మొదలగు వాటికి అదనపు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఏది ఏమైనా SSA లక్ష్య సాధనకు కావలసిన భౌతిక, మానవ వనరుల కొరత అదేవిధంగా ఉంది. ముఖ్యంగా క్లాసు రూములు, పాఠ్య గ్రంధాల పంపిణి, టీచర్ల నియామకం మరియు ఉపాధ్యాయ శిక్షణ మొదలగు వానిలో కొరత అలాగే ఉన్నది.

**SSA లో ఇటీవలి మార్పులు (Interventions)**

**i) AIE -** ఆల్టర్‌నేటివ్ అండ్ ఇన్నోవేటివ్ ఎడ్యుకేషన్ (AIE) పిల్లలందరికి ప్రాథమిక విద్యను అందించడానికి చేసిన ఒక ప్రయత్నం ఆటవిక ప్రాంతాలలోను, తీర ప్రాంతాలలోను పేదరికపు అంచున ఉన్న పిల్లలు, సౌకర్యాలు లేని పిల్లలకై ప్రాథమిక విద్యను అందించడానికి అనేక రకాల సంవిధానాలు రూపొందించబడినాయి.

**ii) సివిల్ వర్క్ :** (నిర్మాణపు పనులు) SSA లో ఈ నిర్మాణపు పనులు ఒక ముఖ్యాంశం. మొత్తం బడ్జెటులో ఎక్కువ పెట్టుబడి - సుమారు 33% దీనికై కేటాయించబడింది. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన పిల్లలకు విద్యను అందుబాటులో తీసుకొని రావటమేకాక వారి నిలుపుదలకు తోడ్పడి SSA ఆశయ సాధన జరుగుతుంది. జిల్లా కింది స్థాయిలో రిసోర్సు సెంటర్లకు మౌలిక సదుపాయాల కల్పన, విద్యా స్థాయికి సహాయాన్ని అందించటమేకాక గుణాత్మక విద్యను అందించడానికి ఒక ప్రోత్సాహకం (Catalyst) గా పనిచేస్తుంది.

**iii) నూతన కార్యకలాపాలు :** 6 - 14 సంవత్సరాల బాలబాలికలందరికి తగిన విద్యను అందించడానికి పాఠశాలల్లో అమలు జరిగే అనేక నూతన కార్యకలాపాలు ఉత్తేరకాలు (ప్రోత్సాహకాలు)గా పనిచేస్తాయి. అంతేకాక సాంఘిక, ప్రాంతీయ, స్త్రీ పురుష బేధాలను తొలగించి, ఆ లోపాలను పూరిస్తాయి. ఈ కార్యకలాపాలని పిల్లలకు విద్యాసక్తిని కలుగచేయటంలో విజయం సాధించి వారు చదువులో నిలుపుదలను సాధించడానికి తోడ్పడ్డాయని మీకందరకు తెలుసు. ఈ నూతన కార్యకలాపాల కింద అమలు జరుగుతున్న స్కీములు - శిశు సంక్షేమం మరియు విద్య, బాలికల విద్య, SC/ST విద్య మరియు కంప్యూటర్ విద్య.

**iv. పరిశోధన మరియు మూల్యాంకనము:** ఈ పరిణామం పరిశోధన, మూల్యాంకనం, పర్యవేక్షణ లతో కూడుకొని ఉంటుంది. క్రమం తప్పని స్కూలు మాపింగ్ / మైక్రో ప్లానింగ్‌లు కుటుంబ వివరాలను ఎప్పటికప్పడు తెలియచేయటానికి (సేకరించడానికి) అవకాశం ఉంది. వీటి నిధులను గవర్నమెంటు మరియు ఎయిడెడ్ పాఠశాలలు ఉపయోగించుకొంటాయి. ఈ పరిణామంలో భాగాలే కింది కార్యకలాపాలు.

- రిసోర్సు పర్సన్స్ యొక్క బృందాన్ని మరియు క్షేత్ర ఆధారిత డేటాను (దత్తాంశాన్ని) సమకూర్చుట.
- క్రమం తప్పని సామాజిక ఆధారిత డేటాను (దత్తాంశాన్ని) సమకూర్చుకొనుట (ఉత్పత్తి చేయుట).
- సాధన నికషలను నిర్వహించడం, మూల్యాంకన అధ్యయనాలు చేయటం.
- పరిశోధనా కార్యకలాపాలు నిర్వహించటం.
- బాలికల అక్షరాశ్యత తక్కువగా ఉన్న జిల్లాలలో స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయుట మరియు బాలికలు, SC/ST మొ॥లగు వారికి ప్రత్యేక మానిటరింగ్ చేయుట.
- మేనేజిమెంటు ఇన్‌ఫర్మేషన్ పైన వ్యయం పెంచుట.
- అత్యవసర వ్యయాలు (ఆగంతుక వ్యయాలు) అయిన చార్టులు పోస్టర్లు, స్కెచ్‌పెన్స్, OHP pen, etc - దృశ్య ఉపకరణాలకు పనికివచ్చే మెటీరియల్ ఖర్చులకు నిధులు సమకూర్చుకోవడం.

సామరస్య పూర్వకమైన అధ్యయనాలు.

**v. పాఠశాల గ్రాంటులు:** ఈ ప్రాజెక్టు కింద ప్రతి స్కూలుకు 2,000 మంజూరు చేయబడతాయి. పాఠశాల గ్రంధాలయాభివృద్ధికి స్కూలు గ్రాంటు కాక 1000 అదనంగా ఇస్తారు. మిగిలిన మొత్తాన్ని స్కూలును అందంగా అలంకరించడానికి, రిపేర్లు మరియు ఫర్నీచర్‌ను బాగు చేయించుటకు, సంగీత వాధ్యాలు మరియు పాఠశాల వాతావరణాన్ని మెరుగుపరచటానికి క్రయాత్మకం మరియు క్రియాత్మకం కాని వస్తు సామాగ్రిపై వెచ్చిస్తారు.

**vi. ఉపాధ్యాయుల గ్రాంటులు:** ప్రతీ టీచరుకు తరగతి గదిలో బోధన మెరుగుపరచడానికి, బోధనోపకరణముల తయారికి రూ॥500ల గ్రాంటు ఇవ్వబడుతుంది. ప్రతిభావంతమైన (ప్రభావవంతమైన) క్లాస్‌రూం బోధనకు అభ్యస ప్రక్రియ బోధనోపకరణముల తయారీకి దీనిని టీచర్లు ఉపయోగిస్తారు.

**vii. ఉపాధ్యాయ శిక్షణ:** పిల్లలందరికి గుణాత్మకమైన విద్యను అందించడం SSA ముఖ్య లక్ష్యం. విద్య యొక్క గుణాత్మకత పెరగాలంటే ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు కావాలి. SSA యొక్క ముఖ్య ప్రయత్నం నిరంతర ఉపాధ్యాయ శిక్షణ మరియు బోధనను కాలమున పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేయటం. పిల్లలు అభ్యసనాన్ని మెరుగుపరచి తమ సామర్థ్యాన్ని పెంచుకోవటానికి ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ చాలా అవసరం. VEE కి సంబంధించిన అంశాలలో టీచర్లను మాస్టర్ ట్రైనర్స్‌గా అభివృద్ధిపరచాలి. అపుడే వారు బోధన మాత్రమేకాక ఇతర విషయాలలో క్రియాత్మకంగా ఉండగలరు. ప్రాథమిక విద్యలో వస్తున్న నూతన పరిణామాలు, పద్ధతులు టీచర్లు తెలుసుకోవటానికి ఈ వృత్యంతర శిక్షణ ఎంతో అవసరం. శిక్షణను మెరుగుపరచడానికి అనేక సంవిధానాలను ఉపయోగిస్తున్నారు. ముఖ్యమైన సంవిధానాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- ఉపాధ్యాయులకు శిక్షణ, పునఃశిక్షణ
- కొత్త కరిక్యులమ్ మరియు కొత్త పాఠ్య గ్రంథాలను పరిచయం చేయటానికి శిక్షణ.
- నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ (NCF-2005) ను తెలుసుకొనుటకు ఇచ్చు శిక్షణ.
- పరీక్షా సంస్కరణలు
- గ్రేడింగ్ విధానం, అంచనాలపై Grading & Assessment లో శిక్షణ మరియు గ్రేడింగ్ విధాన ప్రభావం.
- విద్యాపరమైన మరియు విద్యేతర (Scholastic and Non-Scholastic) రంగాల అభివృద్ధి.
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలకై అందించే సమ్మిళిత విద్య (Inclusive Education) లో ఉపాధ్యాయులకు శిక్షణ.
- గుణాత్మక విద్య అమలుకై ప్రణాళిక మరియు అమలు.
- రిసోర్సు గ్రూప్స్ (వనరుల బృందాలు) (ప్రతి సబ్జెక్టుకు వేరువేరు రిసోర్సు బృందాలు ఉంటాయి) ప్రది స్థాయిని బలోపేతం చేస్తాయి. 300 - 350 మంది రిసోర్సు బృందాలు ఉంటాయి. ఫాలోఅప్ కార్యకలాపాలు (Followup activities) క్షేత్ర స్థాయి సహాయం, సమీక్షా సమావేశాలు మొదలైనవి అందించాలి. ఈ ఉపాధ్యాయుల కొరకు డైట్ కళాశాలలు

శిక్షణావసరాలను, కఠినంగా ఉన్న అంశాలను గుర్తించి శిక్షణ మాడ్యూల్స్‌ను తయారు చేయాలి. ఈ ప్రక్రియ ఉపాధ్యాయుల గుణాత్మకతను పెంచుతాయి. ప్రాథమిక విద్యా ఉపాధ్యాయులకు అందించే నిరంతర ఉపాధ్యాయ శిక్షణలో విద్యాబోధనా పద్ధతులు, శిశు మనస్తత్వశాస్త్రం పనిచేస్తూ అభ్యసించటం, మూల్యాంక పద్ధతులు మరియు తల్లితండ్రుల శిక్షణ (Parental Training) ముఖ్యాంశాలుగా ఉంటాయి.

**viii. దూరవిద్య :** (Distance Education) దూర విద్యా కార్యక్రమం (DEP) SSAలో ఒక జాతీయాంశము, దీనిని భారత దేశ ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖచే పోషింపబడుతుంది. రాష్ట్ర మరియు యూనియన్ టెర్రిటరీస్ ప్రభుత్వ సహకారంతో ఇందిరాగాంధి నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (IGNOU) దీనిని అమలు పరిచే బాధ్యత వహించింది. ప్రాథమిక విద్యతో సంబంధం కలిగిన టీచర్ మరియు ఇతర వ్యక్తులను సాధికారికంగా తయారు చేసే బాధ్యతను DEP-SSA తీసుకొన్నాయి. మల్టీమీడియా పాకేజిలు అయిన స్వయం-అభ్యసన మెటీరియల్, టెలికాన్ఫరెన్స్ మొదలగు వాటి ద్వారా ముఖాముఖి శిక్షణను అందిస్తుంది. దూరవిద్యా విధానం దేశంలో అనేక మంది ప్రజలకు విద్యనందించడమే కాక శిక్షణలో ఏకరూపాన్ని (ఒకే విధమైన శిక్షణను) అందిస్తూ క్రమానుగతంగా ముఖాముఖీ శిక్షణను అందిస్తున్నదని మీరందరూ అంగీకరించక తప్పదు.

**నియోజనం1** : SSA కు సహాయపడే 3 కార్యక్రమాలను సూచించండి.

**కేస్ స్టడీ** : కొన్ని SSA కేంద్రాలు దర్శించి వాటి పని తీరును అధ్యయనం చేయండి.

## 6.7 మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమం - SSA అమలుకు అది తోడ్పడే విధానం

MID-DAY-MEAL Scheme and its contribution in SSA సామాన్య మానవుని ప్రాథమిక అవసరాలైన ఆహారం, వస్త్రం, ఇల్లు సంపాదించుకోవటానికి విద్య ఒక ప్రముఖ మరియు ముఖ్యమైన పాత్ర వహిస్తున్నది. శిశువును శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎదిగి ఒక చక్కని గుణాత్మకమైన జీవితాన్ని నడపడానికి సంసిద్ధుడిని చేయటమే విద్య యొక్క ముఖ్య ఆశయం. లోకంలో బ్రతకటానికి కావలసిన సామర్థ్యాలను, నైపుణ్యాలను అందచేసి, తనకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనడానికి శిశువును సమర్థవంతునిగా శిశువును తయారు చేసే ఒక ప్రక్రియ విద్య. అందరికి విద్యను సాధించడంలో ముఖ్యమైన అంశాలు నాలుగు.

ఇవి : అందుబాటులో విద్య, పిల్లల నమోదు మరియు నిలుపుదల మరియు విద్యా సాధన. పై నాలిగింటిని ముఖ్య ఆశయాలుగా మధ్యాహ్న భోజన పథక ప్రయత్నం ఎంచుకున్నది.

ఈ ప్రయోజనాలు పొందని ప్రజలకు విద్యను అందించడానికి ప్రాథమిక విద్య రంగంలో అనేక స్కీములు ప్రవేశపెట్టబడినాయి. ప్రాథమిక విద్య సార్వజనీనం చేయబడి అనేక ప్రధాన

ప్రభుత్వ కార్యక్రమాలు సర్వశిక్ష అభియాన్, మొదలగునవి ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవటానికి ప్రయత్నిస్తున్నాయి. అయినా కాని కొందరు ప్రాథమిక విద్యావకాశాలను కోల్పోతున్నారు. కారణం పేదరికం కారణంగా తల్లిదండ్రులు వారి పిల్లలను స్కూలుకు పంపలేకపోతున్నారు. ఇటువంటి తల్లిదండ్రులకు తమ పిల్లలను స్కూలుకు పంపటం అదనపు ఆర్థిక భారం మాత్రమే కాక వారిని పనికి పంపకపోవటం వలన వారికి వచ్చే ఆదాయం తగ్గిపోతుంది అన్న ఆలోచన. ఆర్థికంగా వెనుకబడి ఉన్న తల్లిదండ్రుల వైఖరి ఇది. ఇందుకు వారికి వారి పోషకావసరాకు తగ్గట్లుగా ఆహారాన్ని అందించటం ద్వారా వారిని, వారి పిల్లలను చదువుకోవటం కోసం ప్రోత్సహించవచ్చు. 1995, అక్టోబర్ 2 నుండి భారత ప్రభుత్వం జాతీయ పౌష్టికాహార సహాయ కార్యక్రమాన్ని ప్రాథమిక విద్యకు సహాయంగా ప్రవేశపెట్టింది. దీనిని 'మధ్యాహ్న భోజన పథకం' అని కూడా అంటారు. ఈ పథకం కింద ప్రాథమిక విద్యా స్థాయిలోని విద్యార్థులు ఒక్కరికి 3 కె.జి.ల గోధుమలు 80% హాజరు ఉన్న విద్యార్థులకు ఇస్తారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసికొని 28, నవంబరు 2001లో రాష్ట్ర / యూనియన్ టెరిటమన్ ప్రభుత్వాలను మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించమని ఆదేశించింది. దీని ప్రకారం ప్రాథమిక విద్యా స్థాయిలోని ప్రతి పిల్లవాడు 800 కాలరీల శక్తి కలిగిన 8 - 12 గ్రాముల ప్రొటీన్లు ప్రతిరోజు కనీసం 200 రోజులు అందచేయాలి.

డాక్టరు ఎమ్.జి.రామచంద్రన్ ఈ పథకాన్ని సార్వజనీనం చేసి దీనిని 10వ తరగతి వరకు అందచేయాలని నిశ్చయించాడు. దేశంలోనే తమిళనాడు మధ్యాహ్న భోజన పథకం ఉత్తమమైనది. అంతకంటే మరియొక ఆసక్తికరమైన అంశం పాండిచ్చేరి చరిత్రలో కనబడుతుంది. చాలా కాలం క్రితం 1930లోనే ఈ పాఠశాలలో భోజన పథకం ప్రప్రథమంగా ప్రారంభం అయింది.

కె.కామరాజుకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాలన్న ఆలోచన వచ్చిన కథను తెలుసుకుందాం. అతను ఒకసారి ఆవులు, మేకలతో బిజీగా ఉన్న కొందరు పిల్లలను చూసాడు. చిన్న పిల్ల వానిని పిలిచి "ఈ ఆవులతో మీరు ఏం చేస్తున్నారు? స్కూలుకు ఎందుకు వెళ్లటం లేదు?" అని అడిగాడు. వెంటనే ఆ పిల్లవాడు "నేను స్కూలుకు వెళితే నువ్వు నాకు తినటానికి తిండి పెడతావా?" తింటేనే నేను చదువుకుంటాను" అని సమాధానం ఇచ్చాడు. ఆ పిల్లవాడి సమాధానమే ఈ మధ్యాహ్న భోజన పథకం అన్న ఆలోచన ఇచ్చింది.

అనేక ఇతర రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని ప్రవేశపెట్టాయి. 1980 చివరలో గుజరాత్ రాష్ట్రం ప్రవేశపెట్టిన పథకం గుర్తించదగినది. 1995లో కేరళ రాష్ట్రం వండిన భోజనాన్ని సప్లై చేసింది. ఆ తరువాత మధ్యప్రదేశ్ మరియు ఒరిస్సా స్వల్పంగా దీనిని ప్రారంభించాయి. 2001, నవంబరు, 28న సుప్రీంకోర్టు వండిన ఆహారాన్ని సప్లై చేయమని ఇచ్చిన ఆదేశం ఒక గుర్తించదగిన సంఘటన. ఇది అన్ని స్కూల్స్ - గవర్నమెంట్, గవర్నమెంటు సహాయంతో నడిచే పాఠశాలలు దీనిని తప్పనిసరిగా అమలుపరచాలి. ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఈ

ఆదేశాన్ని తిరస్కరించాయి. 2005 నాటికి అన్ని పాఠశాలలలో ఈ పథకం సార్వజనీనం అయింది. ఇటీవల గవర్నమెంటు ఆఫ్ ఇండియా మధ్యాహ్న భోజన పథకం వెబ్‌సైటు : http://mdm.nic.in పేరున ప్రారంభించింది.

**ప్రాథమిక విద్యకై సహాయపడే "జాతీయ పౌష్టికాహార కార్యక్రమం":**

ప్రారంభంలో తమిళనాడులోని మధ్యాహ్న భోజన పథక కార్యక్రమం 'జనాకర్షణ కోసం చేసే పని'గా పేరు సంపాదించినా దాని విజయం ఈ ప్రాజెక్టును ప్రజలలో పేరు పొందేలా చేసింది. ఈ విజయం చాలా అద్భుతంగా మారి 1995లో ఆ నాటి మన భారత ప్రధాని పి.వి. నరసింహారావు గారు దీనిని పొగడటమే కాక దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. అవిధంగా 'జాతీయ పౌష్టికాహార కార్యక్రమం ప్రాథమిక విద్యకు సహాయపడింది'.

ఈ పథకం ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉచితంగా బియ్యం, గోధుమలు మొ॥ వాటిని పంపిణీ చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పదార్థాలు, జీతాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను చూచుకుంటాయి. చాలా రాష్ట్రాలు ఈ బడ్జెటు భారం మోయలేక భారత ప్రభుత్వం నుండి వచ్చిన ధాన్యాన్ని తల్లిదండ్రులకు పంచుతూ ఉండేవి. ఈ పద్ధతిని "డ్రై రేషన్" అని పిలుస్తూ ఉండేవారు. కాని 2001, నవంబరు సుప్రింకోర్టు ఒక గొప్ప ఆదేశాన్ని ఇచ్చింది. దాని ప్రకారం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 'డ్రై రేషన్'కు బదులు వండిన ఆహారాన్ని పిల్లలకు అందించాలి. ఈ ఆదేశం 2002, జూన్ నుండి అమలులోకి వచ్చింది. కానీ దీన్ని కూడా కొన్ని రాష్ట్రాలు ఉల్లంఘించాయి. అయితే కోర్టు నుండి ఒత్తిడి, ఆహారపు హక్కును ప్రచార సాధనాలు ప్రచారం చేయడంతో మిగత రాష్ట్రాలు కూడా వండిన ఆహారాన్ని అందించటం ప్రారంభించాయి.

2004లో ఏర్పడిన కొత్త సంకీర్ణ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడింది. అది పిల్లలందరికి వండిన ఆహారం కోసం అయ్యే ఖర్చును కేంద్రమే భరిస్తుందని హామీ ఇచ్చింది. దీని ప్రకారం సామాన్య కనీసపు ప్రోగ్రాం (కామన్ మినిమమ్ ప్రోగ్రాం) (Common Minimum Programme) గా మారి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని అందించడమేకాక వంట గదుల నిర్మాణాన్ని మౌలిక సదుపాయాలను కూడా అందించింది. ఈ పథకం దేశంలోని పిల్లలందరికి ప్రాథమిక పాఠశాలల్లో విస్తరించబడినది. 2005 నాటికి ఈ పథకం ద్వారా 130 మిలియన్ల మంది పిల్లలు ప్రయోజనం పొందారు.

## 6.8 R.T.E. - 2009, సర్వశిక్షాభియాన్‌ల క్రమబద్ధీకరణ

2010, ఏప్రియల్ 1 నుండి పిల్లలు "ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు" ఆచరణలోకి వచ్చింది. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు 8 సంవత్సరాల ప్రాథమిక విద్యను అందించడమేకాక, తరగతి గదులు (పాఠశాల) తమ పొరుగునే ఉండేటట్లు దగ్గరలో

ఉండేటట్లు ఏర్పాట్లు జరిగాయి. ఈ సబ్-యూనిట్ చదివిన తరువాత మీరు చేయగలిగిన అంశాలు:

**క్రమబద్ధీకరణ లక్ష్యాలు :**

- ప్రత్యేకావసరాలు ఉన్న పిల్లలకు సమ్మిళిత విద్యను అందించే విషయంలో రెగ్యులర్ స్కూలు టీచర్లు మరియు స్పెషల్ టీచర్ల వైఖరిని అంచనా వేయటం.
- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వ్యవహారంలో సమ్మిళిత విద్యా వ్యవస్థకు సేవలు అందించే విషయంలో రెగ్యులర్ టీచర్లు మరియు స్పెషల్ టీచర్లు వీరికి గల సామర్థ్యాల అంచనా వేయటం.
- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను సాధారణ విద్యార్థులలో కలిపినపుడు సామాన్య విద్యార్థుల వైఖరి అంచనా వేయటం.
- సమ్మిళిత విద్యా వ్యవస్థలో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులతో వ్యవహరించేటపుడు వారితో టీచర్లకు గల సంబంధాలు ముఖ్యంగా చైతన్యం, వైఖరుల మధ్య గల సంబంధాలు మరియు టీచర్ల సామర్థ్యాలు మొదలగు వాటి మధ్య గల సహసంబంధాన్ని కనుక్కోవటం.
- నిత్య జీవితానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ సాంకేతిక సామర్థ్యాలు ఉపయోగించటం సృజనాత్మకతను ప్రోత్సహించడం మొ॥ అభివృద్ధి చేయటం.
- అభ్యసనంలో క్లిష్టత ఉన్నపుడు పిల్లలకు సహాయం అందించటం, వారి అకడమిక్ పర్ఫామెన్స్ వంటి విషయంలో తల్లిదండ్రులకు టీచర్లకు శిక్షణ ఇవ్వటం.
- ప్రాథమిక విద్యా స్థాయిలో డ్రాప్ అవుట్స్ (స్కూలు మానివేసిన) పిల్లల విషయంలో సాంఘిక - ఆర్థిక కారణాలను విశ్లేషించటం.
- బాలికల నమోదు, స్కూలు మానివేయటం, నిలుపుదల ప్రాథమిక స్థాయిలో అంచనా వేయటం.
- నమోదుపై ప్రభావం చూపే ఆర్థిక, జనాభా కారణాలను అంచనా వేయటం.
- శిక్షణకు తోడుగా SSA స్కీము యొక్క భౌతిక, ఆర్థిక పర్ఫామెన్స్ (performance) ను పరీక్షించటం.

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలసంఖ్య చాలా తక్కువగా ఉండేటపుడు కొత్త విద్యా సంవత్సరంలో అధికారులు విద్యా హక్కును ఏవిధంగా అమలుపరచగలరు? సర్వశిక్షా అభియాన్ నిబంధనల ప్రకారం (నియమాల ప్రకారం) పిల్లలందరికి ఉచిత నిర్బంధ ప్రాథమిక హక్కును

ఇవ్వటం జరిగింది. గవర్నమెంటు నిబంధనల ప్రకారం 300 జనాభా ఉన్న ప్రాంతానికి, 1 కి.మీ. పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల; 800 జనాభా, ప్రతి 2 కి.మీ. పరిధిలో ఒక ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం బేసిక్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి రికార్డుల ప్రకారం 1,032 ప్రాథమిక పాఠశాలలు, 352 ప్రాథమిక పాఠశాలలు ప్రతి జిల్లాలో ఉన్నాయి. వీటికి తోడుగా 780 గుర్తింపు పొందిన ప్రాథమిక మరియు 577 ప్రాథమిక పాఠశాలలు ప్రతి జిల్లాలో ఉన్నాయి. మొత్తం కలిపి చేస్తే ప్రతి జిల్లాలో 1,812 ప్రైమరి పాఠశాలలు మరియు 929 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయి. కాని 2001 జనాభా లెక్కల ప్రకారం, SSA నిబంధనల ప్రకారం 10,462 ప్రాథమిక మరియు 3,923 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 31,38,671 మంది జనాభాకు జిల్లాలో ఉన్నాయి. ఇవికాక ప్రయివేటు, ప్రభుత్వేతర, మద్రసాలు కూడా ఉన్నాయి. 2001లో గవర్నమెంటు ఆధ్వర్యంలో నిర్ణీతకాలంలో సార్వజనీన ప్రాథమిక విద్య సాధనకే SSA కార్యక్రమం ప్రారంభించబడినది. దేశవ్యాప్తంగా ఈకార్యక్రమ విస్తరణ కోసం, అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యాన్ని కూడా తీసుకొన్నది. ఈ కార్యక్రమం స్కూలు మానివేసిన పిల్లలు సాధారణ విద్యా ప్రవాహంలో చేరటానికి అనేక సంవిధానాలు రూపొందించింది. తద్వారా 8 సంవత్సరాలపాటు విద్యను 6 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు అందిస్తున్నది. 2010 నాటి ఈ గ్రూప్‌లో ఉన్న పిల్లలందరికి ఉపయోగపడే తగిన ప్రాథమిక విద్యను అందించాలని సంకల్పించింది.

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు 2009లో రూపొందింపబడి ఏప్రియల్, 1 2010 నాటికి అమలు జరిగింది. దాని ప్రభావం ద్వారా ప్రతి శిశువు తప్పక స్కూలులో చేరాలి. 6 - 14 వయస్సు గల పిల్లలు ఇంకా చాలా మంది పొలాలలో పనిచేస్తూ ఉన్నారు. లేబరు డిపార్టుమెంటు రికార్డుల ప్రకారం 1996 నాటి సుమారు 5,000 పిల్లలు ప్రమాదకరమైన, ప్రమాదకరం కాని కర్మాగారాలలో పని చేస్తున్నారు. వీరందరు ఉత్తరప్రదేశ్ లోని వారణాసి, చాందేలి, జౌన్‌పూర్ మరియు ఘాజిపూరులకు చెందిన వారు. అడిషనల్ లేబర్ కమీషనర్ అయిన డి.కె. కాంచన్ గారి ప్రకారం జాతీయ బాల కార్మిక ప్రాజెక్టు (NCCP) కింద ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయబడినాయి. 70 పాఠశాలలు వారణాసి జిల్లాలోను, 30 అటువంటి పాఠశాలలు, జూవూన్‌పూర్‌లోను, 20 ఘాజీపూర్‌లో నడుపబడుతున్నాయి. 3 సంవత్సరాల కాలంపాటు ప్రతి స్కూలు 50 మంది పిల్లలకు విద్యనందిస్తుంది.

ఆల్ ఇండియా ఎడ్యుకేషనల్ సర్వే ప్రకారం సుమారు 3,878 అర్బన్ కేంద్రాలు లేదా ప్రాంతాలు అంచనా వేయబడిన 190.5 మిలియన్ జన సంఖ్య కలిగిన ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో 74,656 స్కూల్స్ 4 - 5 సంవత్సరాలపాటు విద్యనందిస్తాయి. దీని ప్రకారం 2,500 జనాభాకు 1 ప్రైమరి స్కూలు ఉన్నది. మొత్తం భారతదేశంలో సుమారు 12 లక్షల మంది 5 నుండి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు ప్రమాదకరమైన వృత్తులు - నిర్మాణపు పనులు మరియు వస్తువుల తయారీ కర్మాగారాలలో పనిచేస్తున్నారు.

SSA సంవిధానాలన్నింటి యొక్క అమలు మరియు దాని మొత్తం అప్రోచ్ అన్నీ కూడా RTE Act యొక్క ప్రభావాన్ని కలిగి ఉన్నాయి. SSA దృక్పథం, దాని సంవిధానాలు మరియు నిబంధనలు క్రమబద్ధీకరించబడి RTE మాండేట్ అనుసరించి ఉంటాయి. ఈ సందర్భంలో ఒక MHRD ఒక కమిటిని నియమించింది. దాని చైర్‌పర్సన్ శ్రీ అనీల్ బోర్డియా, ఫార్మర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ, భారత ప్రభుత్వం SSA మరియు RTE Act పై ఫాలోఅప్ ఆక్టివిటీ ఉండాలని నిర్దేశించారు. ప్రారంభంలో మీటింగ్స్‌లో HRD మంత్రిత్వ శాఖ ప్రకారం నడచుకొన్నది. అయితే RTE 2009 ని అమలుపరచటంలో సరిఅయిన నిబంధనలు నిర్దేశించలేకపోయింది.

## 6.9 సారాంశం

ఈ యూనిట్ సర్వశిక్షా అభియాన్ (SSA) సార్వజనీన ఉచిత ప్రాథమిక విద్య అమలుకై సంవిధానాలను నిర్వచించింది. మీరు చూసినట్లుగా మొదట SSA ముఖ్య లక్షణాలను వివరించి, తరువాత ఆశయాలు, లక్ష్యాలు పేర్కొన్నది. అంతేకాక ఈ యూనిట్ SSA యొక్క విశాల సంవిధానాలను చర్చించింది. SSA విజయవంతంగా అమలు జరగడానికి పబ్లిక్ - ప్రయివేట్ భాగస్వామ్య ప్రాముఖ్యతను కూడా చెప్పకున్నాం. ఇంకా స్కూలు సంబంధిత సౌకర్యాలను కూడా చర్చించింది. ఈ పథకం వెనక ముఖ్య ఉద్దేశ్యం విద్య అందుబాటు మరియు నిలుపుదలలను చర్చిస్తూ 6 - 14 సంవత్సరాల పిల్లలు స్కూలు బయట లేకుండా ఉండటానికి చర్యలు తీసుకొన్నది. ఈ సందర్భంలో మధ్యాహ్న భోజన పథకం యొక్క సేవలను కూడా చర్చించుకున్నాం. ఇక చివరిగా SSA కి RTE Act, 2009 క్రమబద్ధీకరణ చర్చించాము.

## 6.10 సంప్రదించవలసిన గ్రంధాలు

Bhumika : A Hand **Book** on Roles and Responsibilities of Head Masters/Head Teachers under **SSA**. Bihar. A Guide **Book** for Early Child Care

www.educationforallinindia.com/ www.indianexpress.com/news/lesson-learnt-mp-monitors-ss

depssa.ignou.ac.in/wiki/index.php/Publications

## 6.11 భాగాంత కృత్యాలు

1. SSA యొక్క ప్రాథమిక లక్షణాలు ఏవి?
2. SSA క్రింద మీ ప్రాంతంలో 6 నుండి 14 సంవత్సరాల బాలికలు విద్యను పొందుతున్నారా? ఒక రిపోర్టు తయారు చేయండి.

# భాగం -7: సార్వజనీన ప్రాథమిక విద్యా విధానం - ప్రణాళిక, నిర్వహణ

**నిర్మాణం**


7.0 పరిచయం

7.1 అభ్యాసన లక్ష్యాలు

7.2 ప్రాథమిక విద్యా వ్యవస్థ వికేంద్రీకరణ

7.2.1 కేంద్రీకృత వికేంద్రీకరణ విద్యా వ్యవస్థ

7.2.2 వికేంద్రీకరణలో భారతదేశ అనుభవం

7.3 సూక్ష్మస్థాయిలో ప్రణాళిక

7.3.1 ప్రణాళిక అనగా నేమి?

7.3.2 సూక్ష్మ ప్రణాళిక

7.3.3 సూక్ష్మ ప్రణాళికలో కమ్యూనికి భాగస్వామ్యానికి సోపానాలు

7.3.4 DEO, DRC(DIET), BEOs, BRCs యొక్క అధికారాలు, బాధ్యతలు

7.3.4.1 పాఠశాలల పర్యవేక్షణ, విచారణ

7.4 ప్రాథమిక విద్యలో పాలనా ప్రభుత్వ సంబంధ విషయాలు

7.4.1 పాలన సంబంధ విషయాలు

7.4.2 ఉపాధ్యాయుల ఎంపిక నిర్వహణ

7.4.3 పాఠశాల నిర్వహణ కమిటి పాత్ర

7.5 పాఠశాల నిర్వహణ విద్యాహక్కు చట్టం (RTE ACT 2009)

7.6 సమర్థవంతమైన పరిపాలన సామర్థ్యాల పెంపుదలలో సమాచార వ్యవస్థ పాత్ర

7.6.1 UEE నిర్వహణలో సమాచార ప్రసార సాంకేతికత

7.6.2 పాఠశాల Net అంటే ఏమిటి?

7.6.3 పాఠశాల Net విధులు

7.6.4 పాఠశాల నెట్‌వర్క్ Net

7.7 ఆర్థిక విధానం

7.8 సారాంశం

7.9 ఉపయుక్త గ్రంథ సూచిక

7.10 భాగాంత అభ్యాసం


## 7.0 పరిచయం

భాగాలు 5,6 లో చదువుకున్నట్లుగా విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రాథమిక విద్య అనేది ప్రతి పిల్లవానికి ప్రాథమిక హక్కు. ఈ భాగంలో ప్రాథమిక విద్యా సార్వత్రీకరణకు తీసుకున్న వ్యూహాలు వివరించబడ్డాయి. ఒక ఉపాధ్యాయునిగా మీరు పిల్లలకు అక్షరజ్ఞానం అందించుటలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ప్రాథమిక విద్యకు దూరంగా వున్న బడి బయటి

Notes

పిల్లలు, వికలాంగులు, మైనార్టీ వర్గాలకు చెందిన పిల్లలు, వలసకుటుంబాలలోని పిల్లలు, బాలకార్మికులు మొ॥న పిల్లల సార్వత్రిక ప్రాథమిక విద్య కొరకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై అవగాహన ఏర్పరచుకొంటారు. పైన పేర్కొన్న వారిలో చాలామంది పిల్లలు బడిలో నమోదు కానటువంటి వారు లేదా వివిధ పరిస్థితుల వల్ల మధ్యలోనే బడి మానివేసిన వారిని కనుగొంటారు.

భాగాలు 4,5లో చర్చించినట్లుగా అందరికీ విద్యను అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు వివిధ కార్యక్రమాలను సిద్ధంచేసింది. ఈ యూనిట్లో ఒక ఉపాధ్యాయునిగా మీరు పిల్లల యొక్క పరిస్థితులలో సంబంధం లేకుండా వారికి విద్యాహక్కు కల్పించడానికి ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి సహాయం చేస్తుందో తెలుసుకుంటారు. దీనికోసం సార్వత్రిక ప్రాథమిక విద్యా ప్రణాళిక అనేది జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల మరియు గ్రామస్థాయిలో ఎలా అమలవుతుందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది పాఠశాల / సంస్థ యొక్క వనరుల సమీకరణకు ఎటువంటి విధానాలు పాటించాలి. ఎవరిని సంప్రదించి అనే విషయాలు తెలుసుకోవడంలో సహాయం చేస్తుంది. ఈ అవగాహన పాఠశాల నిర్ణయించేసుకోవడంలో పాల్గొనడానికి సహాయం చేస్తుంది.

## 7.1 అభ్యాసన లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను అవగాహన చేసుకొంటారు.

- సార్వత్రిక ప్రాథమిక విద్యా అమలుకొరకు విభిన్న వనరులను, పథకాలు, మార్గాలు, గుర్తిస్తారు.
- పాఠశాల పరిసరాల నుండి వచ్చే విద్యార్థులు ఎదుర్కొనే సంక్లిష్టతలను విశ్లేషిస్తారు.
- మీ పాఠశాల పరిసరాలలోని సామాజిక వనరుల లభ్యతను, నైపుణ్యాలను చర్చిస్తారు.
- ప్రాథమికవిద్య ఆసక్తిదాయకంగా, ఆనందంగా, నిజజీవిత అనుభవాలకు దగ్గరగా ఉండేలా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను ప్రణాళిక వేసుకుని అమలుచేయాలి.
- మీరు బోధించేటప్పుడు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనడానికి పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు, స్థానిక నాయకులు, రిసోర్స్‌పర్సన్, ఇతర సంస్థల యొక్క పాత్రను వివరిస్తారు.

సార్వత్రిక ప్రాథమిక విద్య ప్రణాళిక, నిర్వహణకు పాటించవలసిన వ్యూహాలు ప్రాథమిక విద్యకు సలహా, సూచనాకేంద్రంగా పనిచేస్తాయి.

"వ్యూహం" అంటే 'అందుబాటులో వున్న వనరులను ఉపయోగించి లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగించే సమర్థవంతమైన ప్రణాళిక"

Notes

## 7.2 ప్రాథమిక విద్యావ్యవస్థ వికేంద్రీకరణ

### 7.2.1 కేంద్రీకృత విద్యావ్యవస్థ వికేంద్రీకరణ:

కేంద్రీకృత విద్యావ్యవస్థలో నిర్ణయాలు తీసుకోవడం, పర్యవేక్షణ, యాజమాన్య విధులు జాతీయ స్థాయిలో విద్యాశాఖా మంత్రి, రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ ఆధర్వంలో కేంద్రీకృతమై ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల విద్యావ్యవస్థ యొక్క అన్ని అంశాలను నియంత్రిస్తాయి. వారు యాజమాన్య విధులకు సంబంధించిన విధివిధానాలను పర్యవేక్షిస్తారు. అనగా, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి, పాఠ్యప్రణాళిక తయారుచేయడం, కనీస అభ్యసన స్థాయిలందించడం మొ.న విధులు నిర్వహిస్తారు. రోజువారీ కార్యక్రమాల నిర్వహణలో స్థానిక మరియు పాఠశాల అధికారులకు కొన్ని అధికారాలు ఇవ్వబడ్డాయి. పిల్లలయొక్క విద్యా అవసరాలకనుగుణంగా పాఠ్య ప్రణాళికను గానీ, పాఠ్యపుస్తకాలను కానీ, బోధనామాధ్యమాన్ని గానీ మార్చుటకు పాఠశాల ఉపాధ్యాయులకు, పాఠశాలకు పరిమిత అధికారాలు మాత్రమే వున్నాయి.

వికేంద్రీకృత విద్యావ్యవస్థలో ప్రాథమిక విద్యకు సంబంధిచిన పలు అంశాల్లో స్థానిక / గ్రామ పాఠశాల స్థాయిలో విస్తృత అధికారాలు ఉంటాయి. కానీ జాతీయ, రాష్ట్రస్థాయి అధికారులకు పరిమిత అధికారాలుంటాయి. సాధారణంగా ప్రాథమిక విద్యావ్యవస్థలో కేంద్రీకృత, వికేంద్రీకృత అంశాలు ఉంటాయి.

చాలా రాష్ట్రప్రభుత్వాలు ప్రాథమిక విద్యను వికేంద్రీకరించడానికి చొరవ తీసుకుంటున్నాయి. ప్రాథమిక విద్యావ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచడానికి ఒక కొత్త బాధ్యతాయుతమైన వ్యవస్థ ఏర్పాటు కొరకు రాష్ట్రప్రభుత్వాలు కొత్త శాసనాలు చేస్తున్నాయి. జిల్లాస్థాయిలో ప్రాథమిక విద్యా వ్యాప్తి కొరకు సమాజం, ఎన్‌జివోల యొక్క సహకారం కొరకు కొన్ని రాష్ట్రాలు ప్రయత్నం చేస్తున్నాయి. మొత్తం మీద కేంద్రీకరణ నుండి వికేంద్రీకరణ ప్రక్రియ అనేది చాలా నెమ్మదిగా జరుగుతుంది. దేశంలో వికేంద్రీకృత ప్రాథమిక విద్యా లక్ష్యం అనేది క్రమంగా నిర్ణయం తీసుకొనే అధికారాన్ని రాష్ట్రం నుండి జిల్లాలకు, జిల్లాలనుండి ఉపజిల్లాలకు, స్థానిక సంస్థలకు బదలాయించడం జరుగుతుంది.

వికేంద్రీకరణ వల్ల జిల్లాస్థాయి ఉపజిల్లాస్థాయి అధికారులకు ఎక్కువ బాధ్యత అప్పగించడం జరిగింది. వీరు విద్యార్థుల విద్యా అవసరాలకనుగుణంగా ఉపాధ్యాయులను నియమించుటకు, పాఠశాల నిర్వహణ, స్థానిక ప్రభుత్వాలకు ఎక్కువ బాధ్యత ఇవ్వడం జరుగుతుంది.

వికేంద్రీకరణ విద్య యొక్క ముఖ్యలక్ష్యం - ప్రాథమిక విద్యలో సహిత విద్య (సమ్మిళిత విద్య), సమాన లక్ష్యాన్ని సాధించడం. అయినప్పటికీ ప్రణాళికాబద్ధంగా ఈ సంస్కరణలను అమలుచేసినప్పుడు మాత్రమే పునరుద్దరించబడ్డాయి. రాష్ట్రస్థాయిలో ప్రాథమిక విద్య జాతీయ లక్ష్యాలను చేరుకోవడానికి, వ్యవస్థాగత సంస్కరణలు, పర్యవేక్షణ, పురోగతిని సమన్వయం చేయడంలో జాతీయ ప్రభుత్వం ముఖ్యపాత్ర పోషిస్తుంది.

వికేంద్రీకరణలో కొన్ని పరిమితులు ఉన్నాయి. ప్రాధమిక విద్యలో నిధులు, అధికారాల పంపిణీ, భాద్యతలు పంపకంలో స్థానిక జవాబుదారీతనం, సమర్థతలు ప్రభావం చూపుతాయి. UEE లక్ష్యసాధనలో లక్ష్యాన్ని సాధించకపోతే ప్రతివాటాదారుడు ఆ అపజయాన్ని ఇతరులపై మోపుతాడు.

జాతీయ విద్యా పథకం (1986) ప్రకారం ప్రాథమిక విద్యలో వికేంద్రీకరణ ప్రణాళిక, నిర్వహణ లక్ష్యంగా నిర్దేశించబడింది. ప్రాధమిక విద్యా నిర్వహణలో సమాజాన్ని ప్రత్యక్షంగా పాల్గొనేలా చేయడం కోసం విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ (VEC) రూపంలో పాలసీ రూపొందించబడింది. ప్లాన్ అఫ్ యాక్షన్ (POA) 1992 ప్రకారం సూక్ష్మ ప్రణాళిక అనేది పిల్లవాడి విద్యా ప్రగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, తన విద్యను తన ఇష్ట ప్రకారం కనీసం 8 సం.ల పాఠశాల విద్యను, పూర్తి చేసేలా రూపొందించబడింది.

### 7.2.2 వికేంద్రీకరణలో భారతదేశం అనుభవం

విద్యావ్యవస్థ అనేది సమాజంతో సంబంధం లేకుండా ఒంటరిగా పనిచేయలేదని మీరు అంగీకరిస్తారు. మన సామాజిక వ్యవస్థ అనేది అనేక రకాల తరగతి, కుల, లింగ, మత వర్గాలుగా విభజించబడింది. కొన్ని వర్గాలకు చెందిన చాలా మంది ప్రజలకు నేటికీ గృహం, నీరు, పారిశుద్యం, విద్యుత్, ఆరోగ్య సేవలు, విద్య అందుబాటులో లేవు. కనీసం ప్రాథమిక విద్య లేనిచో వారు జీవితంలో చాలా ఘర్షణపడాల్సి వస్తుంది.

73 వ, 74 వ రాజ్యాంగం సవరణ ద్వారా స్థానిక ప్రభుత్వాలు శక్తివంతమైన, చురుకైన పాత్ర పోషించడానికి సమిష్టి వాతావరణాన్ని సృష్టించాయి. తద్వారా స్త్రీలకు షెడ్యూల్ కులాలు, తెగలు, మైనార్టీలు, ఇతరులకు తమ అభిప్రాయాలు వెలిబుచ్చడానికి అవకాశం కల్పించింది. ఈ సందర్భంలో మన అనుభవాలు క్రింది వాటిని ప్రతిబింబిస్తాయి.

- ICDS అనుభవాల ప్రకారం 0-6 సం.లోపు పిల్లల ఆరోగ్యం, పోషక స్థితి మెరుగుపరచడానికి స్థానిక ప్రజల ప్రమేయం కీలకమైంది అని తెలిసింది.
- జాతీయ అక్షరాస్యతామిషన్ ప్రచారం చేసే విధానం ద్వారా జిల్లాస్థాయిలో అక్షరాశ్యతా శాతం పెంచడానికి ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.
- జిల్లా ప్రాధమిక విద్యా పథకం (DPEP) నవంబర్ 1994లో ప్రారంభించారు, దేశవ్యాప్తంగా UEE ని అమలు చేయడానికి DPEP వ్యూహంగా ఎంచుకొన్నారు.
- అభివృద్ధి ప్రణాళిక కోసం, ప్రధాన బాధ్యతను DIETకు అప్పగించడం జరిగింది. రాష్ట్రంలో ప్రాథమిక విద్యను సాకారం చేయడానికి, పురోగతిని అంచనా వేయడానికి, అంతిమ బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపై ఉంటుంది.
- వివిధ పట్టణ, స్థానిక ప్రభుత్వాలతో, పంచాయితీరాజ్ సంస్థలలో పనిచేస్తున్న విద్యానిపుణులకు, అధికారులకు శిక్షణ, ప్రణాళిక, నిర్వహణ, వ్యూహాల గురించి నిరంతరం శిక్షణ సహకారం అందించాలి.

- చివరగా, వివిధ రాష్ట్రాలలో విద్యలో వివిధ వర్గాలు, స్థానిక స్థాయిలోని సంస్థలు బలపరచబడ్డాయి.
- ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ECCE) UEE చాలా ముఖ్యమైనది. కాబట్టి UEE లక్ష్యం ECCE ఆధారంపై నిర్మించుకోవాలి. పూర్వపాఠశాల పిల్లల్లో ఆరోగ్యం, పౌష్టికాహారం పెంపొందించడానికి ICDS స్థానిక సంస్థల సహాకరంతోనే కృషి చేస్తోంది. ICDS కార్యక్రమము అంతర్జాతీయంగా విజయవంతమైన కార్యక్రమము. క్రియాశీల సహకారం కోసం స్థానిక సంస్థల ప్రమేయం వుంటుంది.
    - పంచాయితీరాజ్ సంస్థలు
